RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా నిజన్ 18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:5 THURSDAY ,MAY 7,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :5 గురువారం, మే 7, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నా కాన్వాయ్ కోసం ప్రజలను ఇబ్బంది పెట్టకండి: డీజీపీకి సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తన కాన్వాయ్ కోసం ప్రజలను ఇబ్బందిపెట్టడం సరికాదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరంలో తన పర్యటనల సమయంలో సామాన్య ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు. ప్రజలను రోడ్లపై గంటల తరబడి నిలబెట్టవద్దని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఢిల్లీ వెళుతున్న క్రమంలో విమానాశ్రయం సమీపంలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. తాను వెళుతున్న క్రమంలో, ట్రాఫిక్ నిలిపివేయడంతో వాహనాలు పెద్ద ఎత్తున ఆగడంపై ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేశారు. తన కాన్వాయ్ కోసం సాధారణ ప్రజల పనులకు ఆటంకం కలిగించవద్దని అన్నారు. కాన్వాయ్ వెళ్లే దారితో పాటు ఎదురుగా వస్తున్న వాహనాలను కూడా ఆపేసి ప్రజలను ఇబ్బంది పెట్టడమేమిటని ప్రశ్నించారు. అలా చేస్తే సంబంధిత - మిగతా2లో



## రాహుల్, రేవంత్‌ల పై వ్యాఖ్యలు మంత్రి సీతక్క డిమాండ్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు. వరంగల్ వేదికగా కెటిఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. - మిగతా2లో

## సత్య నాదెళ్ల వంటి వాళ్లు ఇచ్చే విరాళాలకు కూడా లెక్కలు లేవు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

విద్యా రంగంలో పెరుగుతున్న ఫీజుల దోపిడీపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి కోట్లు దండుకుంటున్నాయని, వీటిని - మిగతా2లో



## రైతులు ధైర్యం కోల్పోవద్దు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి

రైతులు కాంగ్రెస్ నయవంచనకు బలికావద్దని.. గుండె ధైర్యం కోల్పోయి ఆత్మహత్యలు చేసుకోవద్దని రైతు సోదరులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రైతులకు మళ్లీ మంచి రోజులు వస్తాయని తెలిపారు. రెండేళ్లలో రాబంధు రాజ్యం పోయి.. రైతుబంధు కేసీఆర్ రాజ్యం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రైతు సంగ్రామ సదస్సులో రైతుల పక్షాన నాలుగు తీర్మానాలు చేస్తున్నామని ప్రకటించారు. కాంగ్రెస్ రాబంధు పాలనలో - మిగతా2లో




## సిఎం పర్యటనలతో ట్రాఫిక్ చిక్కులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తన కాన్వాయ్ కారణంగా సామాన్యులకు, ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీ సీవీ ఆనంద్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. తన పర్యటనల సమయంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీని సీఎం - మిగతా2లో



## ప్రభుత్వ సలహాదారుగా మాజీ డిజిపి నియామకం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర భద్రతా సలహాదారుగా మాజీ డీజీపీ బి. శివధర్ రెడ్డి నియామకం సవాల్ చేస్తూ హైకోర్టులో టి. ధన్‌పాల్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఆయన నియామకం పై ప్రభుత్వం జారీ చేసిన జీవో - మిగతా2లో

## బీఆర్ఎస్ నేత క్రిశాంక్‌కు బెయిల్ మంజూరు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాల నేపథ్యంలో నమోదైన కేసుల్లో ఆయనకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. కేసు వివరాల్లోకి వెళితే... కూకట్‌పల్లిలో కాంగ్రెస్ సోషల్ - మిగతా2లో



## 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'ను నిలిపివేసిన ట్రంప్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఇరాన్‌తో చర్చల్లో పురోగతి సాధించామని, పాకిస్థాన్ వంటి దేశాల అభ్యర్థన మేరకు కీలక నిర్ణయం తీసుకున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. హర్మూజ్ జలసంధిలో అమెరికా నేతృత్వంలో చేపట్టిన 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆయన బుధవారం ప్రకటించారు. అయితే, ఇరాన్‌పై విధించిన దిగ్బంధనం మాత్రం పూరిస్థాయిలో కొనసాగుతుందని స్పష్టం చేశారు. - మిగతా2లో



## మోదీ, అమిత్ షాల వ్యూహాల పై శశిథరూర్ ప్రశంసలు

- కేరళ మినహా ఇతర రాష్ట్రాల్లో పార్టీ పనితీరు నిరాశాజనకంగా ఉందని వ్యాఖ్య
- బీజేపీ నేతల నిర్వహణా నైపుణ్యాల నుంచి ఎంతో నేర్చుకోవాల్సింది ఉందన్న థరూర్

2



తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## రాహుల్, రేవంత్‌ల పై వ్యాఖ్యలు

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు. వరంగల్ వేదికగా కెటిఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిజానికి రైతులను బీఆర్ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. బీఆర్ఎస్ హయాంలో పూర్తి రుణమాఫీ జరగలేదు. నాలుగు విడతలతో రైతులను ఇబ్బందులకు గురిచేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదు. కానీ, ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చింది. కేసీఆర్ పంట బోనస్ హామీ నెరవేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం పంటలకు బోనస్ ఇస్తోంది. రైతు బంధు నిధుల్లో బీఆర్ఎస్ తీవ్ర జాప్యం చేసింది. మా ప్రభుత్వం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు విడుదల చేసింది' అని మంత్రి సీతక్క తెలిపారు. ఫామ్ హౌస్ పాలనలో రైతులు నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం కట్టుబడి పనిచేస్తోంది. ప్రజల్లో తిరుగుతున్నాం.. ఫారిన్ టూర్లలో కాదు. సమ్మక్క-సారలమ్మ ఆలయంపై కేటీఆర్ అసత్య ఆరోపణలు చేశారు. కమిషన్ల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలి. లేకుంటే అదే ప్రజలు బుద్ధి చెప్తారు' అని సీతక్క వెల్లడించారు.

### మోదీ, అమిత్ షాల వ్యూహాల పై శశి థరూర్ ప్రశంసలు

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ తనదైన శైలిలో మరోసారి ముక్కుసూటిగా స్పందిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాల ఎన్నికల వ్యూహాలను ప్రశంసించారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో తమ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కేరళలో యూడీఎఫ్ విజయం సాధించినప్పటికీ, మిగిలిన రాష్ట్రాల్లో పార్టీ పనితీరు నిరాశాజనకంగా ఉందని గుర్తు చేస్తూ, బీజేపీ నేతల నిర్వహణా నైపుణ్యాల నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉందని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా బెంగాల్, అసోంలలో బీజేపీ అనుసరించిన బలమైన వ్యూహాలను ఆయన కొనియాడారు. పశ్చిమ బెంగాల్‌లో తొలిసారిగా, అసోంలో వరుసగా మూడోసారి బీజేపీ అధికార పీఠాన్ని అధిరోహించడానికి సిద్ధమవుతోంది. మరోవైపు తమిళనాడులో నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే 108 స్థానాల్లో గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుండటం దక్షిణాది రాజకీయాల్లో పెను మార్పుగా కనిపిస్తోంది. పుదుచ్చేరిలో సైతం ఎన్డీఏ కూటమి అధికారాన్ని చేపట్టే దిశగా అడుగులు వేస్తోంది.

## 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'ను నిలిపివేసిన ట్రంప్

-మొదటిపేజీ తరువాయి

ఇరాన్‌తో చర్చల్లో పురోగతి సాధించామని, పాకిస్థాన్ వంటి దేశాల అభ్యర్థన మేరకు కీలక నిర్ణయం తీసుకున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. హర్మూజ్ జలసంధిలో అమెరికా నేతృత్వంలో చేపట్టిన 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆయన బుధవారం ప్రకటించారు. అయితే, ఇరాన్‌పై విధించిన దిగ్బంధనం మాత్రం పూర్తిస్థాయిలో కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ మేరకు ట్రంప్ సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేశారు. "ఇరాన్‌తో తుది ఒప్పందం దిశగా గణనీయమైన పురోగతి సాధించాం. పాకిస్థాన్, ఇతర దేశాల అభ్యర్థన మేరకు 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్' కింద నౌకల కదలికలను కొంతకాలం నిలిపివేయాలని నిర్ణయించాం. ఒప్పందం ఖరారవుతుందో లేదో చూసేందుకే ఈ విరామం" అని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు వైట్‌హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన ట్రంప్, ఇటీవలి సైనిక చర్యల్లో ఇరాన్ నావికా, వైమానిక దళాలు పూర్తిగా దెబ్బతిన్నాయని వ్యాఖ్యానించారు. వారి సైనిక శక్తిని సర్వనాశనం చేశామని, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతోందని, అందుకే ఇరాన్ ఒప్పందం కోసం ముందుకు వస్తోందని ఆయన అన్నారు. ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన హర్మూజ్ జలసంధి తమ నియంత్రణలోనే ఉందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ కూడా స్పష్టం చేశారు. ఇరాన్‌తో చర్చల ఫలితం వెలువడేంత వరకు ఈ తాత్కాలిక విరామం కొనసాగనుంది.

### ప్రభుత్వ సలహాదారుగా మాజీ డిజిపి నియామకం

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర భద్రతా సలహాదారుగా మాజీ డీజీపీ బి. శివధర్ రెడ్డి నియామకం సవాల్ చేస్తూ హైకోర్టులో టి. ధన్‌పాల్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఆయన నియామకంపై ప్రభత్వం జారీ చేసిన జీవో నెం. 559పై స్టే విధించాలని హైకోర్టుకు ఆయన విజ్ఞప్తి చేశారు. తాత్కాలిక డీజీపీ నియామకంపై గతంలో దాఖలు చేసిన పిటిషన్‌కు అనుబంధంగా కొత్త అప్లికేషన్‌ను పిటిషనర్ కోర్టులో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా డీజీపీ నియామకం జరిగిందని తన పిటిషన్‌లో ధన్‌పాల్ రావు స్పష్టం చేశారు. యూపీఎస్సీ నుంచి అర్హుల జాబితా తీసుకోలేదని పిటిషన్‌లో ఆయన ఆరోపించారు. ఆ పిటిషన్ పెండింగ్‌లో ఉండగానే.. డీజీపీగా నియామకం జరిగిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. చీఫ్ సెక్రటరీ ర్యాంకులో ఆయనను నియమించడంపై పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు.

# నా కాన్వాయ్ కోసం ప్రజలను ఇబ్బంది పెట్టకండి: డీజీపీకి సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

-మొదటిపేజీ తరువాయి

తన కాన్వాయ్ కోసం ప్రజలను ఇబ్బందిపెట్టడం సరికాదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరంలో తన పర్యటనల సమయంలో సామాన్య ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు. ప్రజలను రోడ్లపై గంటల తరబడి నిలబెట్టవద్దని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఢిల్లీ వెళుతున్న క్రమంలో విమానాశ్రయం సమీపంలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. తాను వెళుతున్న క్రమంలో, ట్రాఫిక్ నిలిపివేయడంతో వాహనాలు పెద్ద ఎత్తున ఆగడంపై ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేశారు. తన కాన్వాయ్ కోసం సాధారణ ప్రజల పనులకు ఆటంకం కలిగించవద్దని అన్నారు. కాన్వాయ్ వెళ్లే దారితో పాటు ఎదురుగా వస్తున్న వాహనాలను కూడా ఆపేసి ప్రజలను ఇబ్బంది పెట్టడమేమిటని ప్రశ్నించారు. అలా చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**డీజీపీ వీడియో కాన్ఫరెన్స్**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీసు కమిషనర్లతో డీజీపీ సీవీ ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ సమస్యపై ముఖ్యమంత్రి పదేపదే మాట్లాడుతున్నారని, ఇది సమస్య తీవ్రతను తెలియజేస్తోందని అన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణను పటిష్ఠం చేసేందుకు అడిషనల్ డీజీపీ ఆధ్వర్యంలో త్వరలోనే ట్రాఫిక్ బ్యూరో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించి విధివిధానాలను రూపొందిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వెళ్లే సమయంలో ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేయకుండా సింగిల్ లైన్‌గా విభజించి వాహనాలను పంపించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను ముందు సిద్ధం చేసుకోవాలని సూచించారు. విమానాశ్రయ పరిసర ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# సిఎం పర్యటనలతో ట్రాఫిక్ చిక్కులు

-మొదటిపేజీ తరువాయి

తన కాన్వాయ్ కారణంగా సామాన్యులకు, ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీ సీవీ ఆనంద్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. తన పర్యటనల సమయంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీని సీఎం ఆదేశించారు. ప్రజలను గంటల తరబడి రోడ్లపై నిలిపివేయొద్దని డీజీపీకి సూచించారు. ఢిల్లీ పర్యటన సందర్భంగా ఎయిర్‌పోర్టు వద్ద ట్రాఫిక్ జామ్‌పై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాన్వాయ్ కోసం ప్రజల పనులకు ఆటంకం కలిగించవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎదురుగా వచ్చే వాహనాలను కూడా ఆపి ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. సీఎం ఆదేశాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ కమిషనర్లతో డీజీపీ సీవీ ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ట్రాఫిక్ సమస్యలపై క్షేత్రస్థాయి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం త్వరలో 'ట్రాఫిక్ బ్యూరో' ఏర్పాటు చేస్తున్నట్లు డీజీపీ ప్రకటించారు. కాన్వాయ్ వెళ్లే సమయంలో ట్రాఫిక్ పూర్తిగా ఆపకుండా సింగిల్ లైన్‌లో వాహనాలు పంపే ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించారు. రద్దీ సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలు ముందుగానే సిద్ధం చేయాలని అధికారులకు డీజీపీ సూచించారు. ఎయిర్‌పోర్టు పరిసరాల్లో అప్రమత్తంగా ఉండాలని డీజీపీ ఆదేశించారు. వర్షాకాలం ముందు.. నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. సిబ్బందిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని.. ఔటర్ రింగ్ రోడ్డుపై అక్రమ పార్కింగ్ నివారణపై దృష్టి సారించాలన్నారు. ఐఎస్‌డబ్ల్యూ, సీఎస్‌డబ్ల్యూ విభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతల విభాగం కూడా ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం అవ్వాలని అధికారులకు డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు.

# బీఆర్ఎస్ నేత క్రిశాంక్ కు బెయిల్ మంజూరు

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాల నేపథ్యంలో నమోదైన కేసుల్లో ఆయనకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. కేసు వివరాల్లోకి వెళితే... కూకట్‌పల్లిలో కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజేంద్ర కుమార్ నివాసం వద్ద గొడవ పడ్డారనే ఆరోపణలపై పోలీసులు క్రిశాంక్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దీనికి అదనంగా, 2024లో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక పాత కేసులో కూడా పోలీసులు పీటీ వారెంట్ జారీ చేసి ఆయనను మేడ్చల్ కోర్టులో హాజరుపరిచారు. ప్రభుత్వ వ్యతిరేక పోస్టులు పెట్టడం, అధికారులను దూషించడం వంటి అంశాలపై ఈ కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో ఉన్న క్రిశాంక్, వీటిపై బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో విచారణ సందర్భంగా, రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సెలవు రోజుల్లో కూడా పీటీ వారెంట్లు జారీ చేస్తూ తనను వేధిస్తున్నారని క్రిశాంక్ తరపు న్యాయవాదులు వాదించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ, నిబంధనల మేరకు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. అంగన్‌వాడీలకు ఫోన్ల కొనుగోలులో జరిగిన అవకతవకలు, మంత్రులపై తాను చేసిన విమర్శల కారణంగానే తనపై అక్రమ కేసులు బనాయించారని క్రిశాంక్ ఈ సందర్భంగా ఆరోపించారు.

# రైతులు ధైర్యం కోల్పోవద్దు..

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ రాబంధు పాలనలో వెయ్యి మందికిపైగా రైతులు చనిపోయారని.. రోడ్డున పడ్డ ఒక్కో రైతు కుటుంబానికి రూ.10లక్షల పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. రైతు సంగ్రామ సదస్సులో చేసిన తీర్మానాలను కాంగ్రెస్ ప్రభుత్వానికి పంపిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. వరంగల్ వచ్చి భద్రకాళి అమ్మవారి మీద ఒట్టుపెట్టి రుణమాఫీ చేస్తానని అన్నాడని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఏ ఊరికైనా వెళ్లి అడుగుదాం.. ఒక్క ఊరిలోనైనా రైతులందరికీ రుణమాఫీ జరిగిందంటే రాజీనామా చేస్తానని సవాలు విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రుణమాఫీ చారానా. టోపీ బారానా అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రుణమాఫీ పూర్తికాక రైతులు పురుగుల మందు తాగారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అన్నీ దందాలు, కమిషన్లు, కొట్లాటలే అని విమర్శించారు. రేవంత్ రెడ్డి 69సార్లు ఢిల్లీకి వెళ్లాడని.. కానీ 69 పైసలు కూడా తేలేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అని ఎద్దేవా చేశారు. ఢిల్లీకి వెళ్లి రేవంత్ రెడ్డి కప్పం కడుతున్నాడని తెలిపారు. రాష్ట్రంలో రాహుల్ బంధు నడుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, ప్రజల గురించి పట్టించుకునే వాళ్లే లేరని అన్నారు. రైతులకు ఇవ్వడానికి పైసలు లేవు.. కానీ రాహుల్ గాంధీకి మాత్రం మూటలు పంపిస్తున్నాడని అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతులను నంబర్‌వన్ స్థానంలో నిలిపారని కేటీఆర్ గుర్తుచేశారు. ఆగమైన తెలంగాణను బాగుచేసింది బీఆర్ఎస్ అని తెలిపారు. రైతు ప్రగతికి కేసీఆర్ అద్భుతమైన పథకాలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. కేసీఆర్ కంటే రైతును బాగా చూసుకున్న నాయకుడు దేశంలోనే లేడని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో రైతు ప్రగతికి విప్లవం సృష్టించామని అన్నారు. పదేళ్లలో రైతులకు రూ.5లక్షల కోట్లు ఖర్చుపెట్టిన నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. కేసీఆర్ హయాంలో సాగు పెరిగి వరంగల్‌లో భూముల రేట్లు పెరిగాయని అన్నారు. కానీ కాంగ్రెస్ వచ్చాక భూముల ధరలు పడిపోయాయని అన్నారు. ధాన్యం కొనుగోలు కోసం వానల్లో, ఎండల్లో రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్సెట్టిపేట కొనుగోలు కేంద్రంలో గోడ కూలి నలుగురు రైతులు చనిపోయారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనుకటి రోజులు వస్తున్నాయని వాపోయారు.

## సత్య నాదెళ్ల వంటి వాళ్లు ఇచ్చే విరాళాలకు కూడా లెక్కలు లేవు: కవిత

-మొదటిపేజీ తరువాయి

విద్యాశాఖ బాధ్యతలు కూడా ముఖ్యమంత్రే చూస్తున్నప్పటికీ, స్కూల్ ఫీజులు 50 నుండి 120 శాతం పెరిగినా పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మే నెలలోనే 'ఫీజుల నియంత్రణ చట్టం' తీసుకురావాలని డిమాండ్ చేశారు. తమిళనాడులో ఉన్నట్లుగా శాశ్వత నియంత్రణ అధికారిని నియమించాలని లేదా గుజరాత్ తరహాలో ప్రాథమిక, ఉన్నత విద్యలకు నిర్ణీత ఫీజుల పరిమితిని అమలు చేయాలని సూచించారు. ప్రైవేట్ స్కూళ్ల దోపిడీపై స్పందిస్తూ... గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా ప్రభుత్వం తక్షణమే జీవో విడుదల చేయాలని కవిత కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తిరుపతి రావు కమిషన్ వేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ స్కూళ్ల ధోరణిని అడ్డుకోవాలన్నారు. తల్లిదండ్రుల బలహీనతను ఆసరాగా చేసుకుని విద్యాసంస్థలు వ్యాపారం చేస్తున్నాయని, దీనికి రాజకీయ నాయకులే మద్దతుగా నిలవడం సరికాదని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వ్యవహారంపై ఆమె సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వ స్థలంలో ఉన్న ఈ స్కూల్‌లో ఏకంగా 120 శాతం ఫీజు పెంచడం దారుణమని మండిపడ్డారు. స్కూల్ కమిటీలో ఉన్న ప్రభుత్వ పెద్దలు అక్కడి 30 ఎకరాల భూమిని కొట్టేసే కుట్ర చేస్తున్నారని, సత్య నాదెళ్ల వంటి ప్రముఖులు ఇచ్చే విరాళాలకు లెక్కలు లేవని ఆరోపించారు.

# అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు ఎక్కడా ఆగకూడదు

**-చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు**
**-తడిసిన ధాన్యాన్ని తిరస్కరించవద్దు**
**-టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి మే 06 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో మంగళవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు ఎక్కడా ఆగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోళ్లు, వర్షాల ప్రభావంపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలో రైతుల వద్ద ఉన్న చివరి గింజ వరకు ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించవద్దని, ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం ఆ ధాన్యాన్ని బాయిల్డ్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయడానికి ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలిపారు. కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ ఎక్కడా ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తడిసిన ధాన్యాన్ని ఎండబెట్టి సమీప పీపీసీ కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తగినంత తార్పాలిన్‌లు అందుబాటులో ఉన్నాయని, రైతులు వాటిని వినియోగించుకోవాలన్నారు.రైతులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని, ప్రతి



ధాన్య గింజ కొనుగోలు చేయబడుతుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో డిసిఓ శ్రీ మాల, డీఎం సివిల్ సప్లై శ్రీకాంత్, డీఎస్ఓ శ్రీనాథ్, డి ఎం ఓ ప్రవీణ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి





**-రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దుష్టి సారించాలి..**
**-కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం..**
**-రైతును మరింత బలోపేతం చేసేందుకు రైతు వారోత్సవాలు..**
**-ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..**

పెద్దపల్లి, ప్రతినిధి మే 06 ( తెలంగాణ పత్రిక )

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో బుధవారం రోజున నిర్వహించిన రైతు వారోత్సవ కార్యక్రమంలో ముఖ్యతిధిగాతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు ఈ సందర్బంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. విజయరమణ రావు మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహిస్తున్నరని తెలిపారు. ఆయిల్ పామ్ సాగులో అంతర్ పంటల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. గతంలో పెసర్లు, జొన్నలు, కందులు వంటి పంటలు పండించిన రైతులు ఇప్పుడు ఎక్కువగా వరి పంటపైనే ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. ఇది రైతులకు లాభదాయకం కాదని, పంట మార్పిడి చేపట్టి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులు ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలను సాగు చేయాలని, భూమి సారాన్ని కాపాడేందుకు యూరియా వినియోగాన్ని తగ్గించాలని, పంట అవశేషాలను కాల్చడం మానుకోవాలని సూచించారు. మన నియోజకవర్గంలో కొంతమంది రైతులు ఎకరానికి రూ.1 లక్ష నుండి రూ.1.5 లక్షల వరకు ఆదాయం పొందుతున్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వరి వేస్తే ఉరే అన్న వారు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైతుల కోసం చేస్తున్న పనులను చూసి, సంక్షేమ పథకాలు చూసి బిఆర్ఎస్ నాయకులు ఓర్వ లేకపోతున్నారన్నారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని, ప్రస్తుతం ఆయిల్ ఫాం కు మంచి డిమాండ్ ఉందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో రైసుమిల్లర్లను, అధికారులను ఒప్పించి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కిలో కటింగ్ కూడా లేకుండా కొనుగోళ్లు జరిపిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పది నుంచి పదిహేను కిలోల కటింగ్లు చేస్తూ మిల్లర్లు, ప్రజాప్రతినిదులు కుమ్మక్క య్యారన్నారు. ఆ సమయంలోను తాను రైతుల పక్షాన పోరాడడం జరిగిందన్నారు. ఆరుగాలం కష్టపడి రైతులు తమ రక్తాన్ని చెమటగా మార్చి ఉత్పత్తి చేసిన పంటలను అమ్ముకోవటానికి వస్తే వారిని వంచించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తాను రైతు పక్షపాతినని, రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న తనకు నేరుగా తెలియజేస్తే పరిష్కారం చేయడం జరుగుతోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు, మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు మరియు పెద్దపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు పలు గ్రామాల సర్పంచ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యువత నైపుణ్యాభివృద్ధితోనే తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధ్యం







**-యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాల కోసం టాస్క్ ఆధ్వర్యంలో కేంద్రం ఏర్పాటు**
**-డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మల్టీమీడియా రంగాల్లో శిక్షణ లభ్యం**
**-మంథనిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభం**
**-పరిశ్రమలకు అనుగుణంగా నైపుణ్యాల పెంపు**
**-టాస్క్ కేంద్రం లక్ష్యం**
**-మహిళల ఆర్థిక సాధికారతకు కుట్టు శిక్షణ కేంద్రాలు, గార్మెంట్స్ యూనిట్**
**-మంథనిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

పెద్దపల్లి, ప్రతినిది మే-06 ( తెలంగాణ పత్రిక )

యువత నైపుణ్యాభివృద్ధితోనే తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధ్యమవుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.బుధవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలతో కలిసి మంథనిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందించి ఉపాధి అవకాశాలను పెంపొందించాలనే లక్ష్యంతో టాస్క్ ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కేంద్రం ద్వారా డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మల్టీమీడియా, ఆడియో విజువల్ రంగాల్లో శిక్షణ అందించబడుతుందని పేర్కొన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీ ఎస్ ఆర్ ) కార్యక్రమంలో భాగంగా సీ టీ ఆర్ ఎల్ ఎస్ డేటా సెంటర్ సంస్థ సహకారంతో యువతకు నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు దాదాపు 220 కిలోమీటర్ల దూరంలో ఉన్న మంథని వంటి ప్రాంతాలకు పరిశ్రమలను తీసుకురావడం సవాలుతో కూడుకున్నదని, ఇక్కడి యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు టాస్క్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, దీనిని సాధించడానికియువతలో నైపుణ్యాలను పెంపొందించడం ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు. మన విద్యార్థులకు మంచి అకడమిక్ పరిజ్ఞానం ఉన్నప్పటికీ పరిశ్రమలకు అవసరమైన కొన్ని నైపుణ్యాలలో లోపాలు ఉన్నాయని, వాటిని అధిగమించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించామని తెలిపారు. మంథనిలోని టాస్క్ కేంద్రం కూడా ఇదే విధంగా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను యువతలో పెంపొందించి వారికి ఉద్యోగాలకు సిద్ధం చేస్తుందని వివరించారు.టాస్క్‌లో నమోదు చేసుకుని పలు శిక్షణ కోర్సులు పూర్తి చేసిన అనేక మంది విద్యార్థులు మల్టీనేషనల్ కంపెనీల్లో మంచి వేతనాలతో ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఇక్కడ మంచి కంపెనీలు శిక్షణ అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని, యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జేఎన్టీయూ మంథనిని ఈ ప్రాంతానికి తీసుకువచ్చిందని, ప్రతి విద్యార్థి భవిష్యత్తు తన బాధ్యతగా భావిస్తున్నానని, క్రమశిక్షణతో శిక్షణ పొందాలని సూచించారు.అలాగే మహిళల కోసం కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. దీని ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందగలరని అన్నారు. గంగాపురిలో రూ.7.3 కోట్ల వ్యయంతో ప్లగ్ అండ్ ప్లే గార్మెంట్స్ యూనిట్‌కు ఈరోజు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఇది పూర్తయిన తర్వాత ఒకేసారి 400 మంది మహిళలకు శిక్షణ అందించవచ్చని, ఇది విజయవంతమైతే మరో యూనిట్‌ను కూడా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

**-పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ,**

ప్రతి నిరుద్యోగ యువకుడు కష్టపడే మనస్తత్వాన్ని కలిగి ఉండాలని, కష్టాలను ఎదుర్కొన్నప్పుడే విజయాలు సాధ్యమవుతాయని గుర్తుంచుకోవాలని సూచించారు. మంథని పట్టణానికి అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో కూడిన శిక్షణ కేంద్రాలను తీసుకురావడమే లక్ష్యంగా టాస్క్ అడ్వాన్స్‌డ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అనేక ఉద్యోగాలు మార్పులకు లోనవుతున్నాయని, మార్కెట్లో నిలదొక్కుకోవాలంటే యువత తప్పనిసరిగా ఏ ఐ వంటి ఆధునిక నైపుణ్యాలను అభ్యసిస్తూ కొత్త సాంకేతికతలను స్వీకరించాలని సూచించారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ టాస్క్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సురేష్, మున్సిపల్ చైర్మన్ వి. శ్రీనివాస్, మినిమమ్ వేజెస్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, టాస్క్ చైర్మన్ నితిన్ కుమార్ రెడ్డి, కంట్రోల్ ఎస్ డేటా సెంటర్ సంస్థ డైరెక్టర్ రాజీవ్ త్రివేది,ఏఎంసీ చైర్మన్ కె. వెంకన్న, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ బొమ్మను ముద్రించాలి

**-ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు లింగమల్ల శంకరయ్య**




పెద్దపల్లి, ప్రతినిధి మే 6 ( తెలంగాణ పత్రిక )

దేశంలో చలామణిలో ఉన్న కరెన్సీ నోట్లపై రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బొమ్మను ముద్రించాలని ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు లింగమల్ల శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహానీయులైన పూలే, సావిత్రి బాయి, అంబేద్కర్ జీవిత చరిత్రలతో పాటు, రాజ్యాంగంలోని అంశాలు ప్రతి ఒక్కరికి తెలిసేలా పాఠ్యాంశాలలో చేర్చాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ బొమ్మ ముద్రించేందుకు ఒత్తిడి తెచ్చేలా ప్రజల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపడతామన్నారు. అదే విధంగా నిట్టూర్ పాఠశాలలో జరిగిన దురదృష్ట సంఘటన చాలా బాధాకరమని, ఈ ఘటన యావత్ ఎస్సీ, ఎస్టీ కులాల వారి మనోభావాలు దెబ్బతీసాయన్నారు. నిట్టూరు కేసు చాలా పెద్దదని, దీని పై సిబిఐ చే పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. నిట్టూరు సంఘటనను ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు ఎంపీలు అసెంబ్లీ, పార్లమెంట్లో లేవనెత్తి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ సంస్కృతిక రాష్ట్ర అధ్యక్షులు దాసరి రామస్వామి, సొసైటీ రాష్ట్ర కార్యదర్శి క్యాదాసి రాజేశం, సొసైటీ జిల్లా అధ్యక్షులు బుల్లయ్య, సొసైటీ నాయకులు మట్ట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## చైర్‌పర్సన్ కు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పోస్టర్‌ను అందజేసిన వైద్య బృందం



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 6

జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి సమిండ్ల వాణి శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మెడ్‌వేవ్ క్యాన్సర్ హాస్పిటల్ వైద్య బృందం.ఈ సందర్భంగా తేదీ 12న జగిత్యాల ఐఎంఏ హాల్‌లో నిర్వహించనున్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి సంబంధించిన పోస్టర్‌ను చైర్‌పర్సన్ కి అందజేసి, శిబిరానికి మున్సిపల్ సిబ్బంది, కార్మికులను కూడా స్క్రీనింగ్ కొరకు పంపించాలని కోరారు.ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండి, ప్రారంభ దశలోనే క్యాన్సర్ నిర్ధారణ చేసుకోవడం ద్వారా మెరుగైన చికిత్స పొందవచ్చని వైద్యులు తెలిపారు.ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చైర్‌పర్సన్ సూచించారు.ఈ కార్యక్రమములో కమిషనర్ సత్య ప్రణవ్, డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, డా. పులిగోళ్ళ హారిక తదితరులు ఉన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం -గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు




కొత్తగూడెం ఆర్ సి మే 06(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్: ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సుజాతనగర్ రైతు వేదికలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సు వారోత్సవాల్లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతుల అభ్యున్నతే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని వీరబాబు తెలిపారు. రుణమాఫీ, వడ్డీ లేని రుణాలు, పంటలకు బోనస్ వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని పేర్కొన్నారు. “ఇది నిజమైన రైతు ప్రభుత్వం” అని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, అప్పట్లో రైతుల సమస్యలను పట్టించుకోకుండా నట్టేట ముంచారని, ఇప్పుడు రైతుల పేరుతో సభలు నిర్వహించడం దారుణమని అన్నారు. గతంలో రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన నాయకులు ఇప్పుడు కపట ప్రేమ చూపించడం విచారకరమని విమర్శించారు. రైతుల సంక్షేమంతో రాష్ట్రంలో సానుకూల మార్పులు కనిపిస్తున్నాయని, రైతులు సంతోషంగా ఉండటం కొందరు నేతలకు ఇబ్బందిగా మారిందని వీరబాబు పేర్కొన్నారు. మోసపూరిత హామీలతో మళ్లీ అధికారంలోకి రావాలని ప్రయత్నించే వారికి రైతులే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైన మండే వీర హనుమంతరావును టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు, స్థానిక కార్పొరేటర్లు, సర్పంచ్‌లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత.**



సారంగాపూర్ మండలం (తెలంగాణ పత్రిక) మే 6

సారంగాపూర్ మండలంలోని రేచపల్లి,కోనాపూర్,లక్ష్మీదేవిపల్లి, ధర్మనాయక్ తండ గ్రామాలలో ఏర్పాటు చేసిన ఐకెపి,డీసీఎంఎస్ పాక్స్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు సూచించారు. కేంద్రాలలో హమాలిలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని,ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లారీలను ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ట్రాక్ షీట్ నమోదు, ట్యాబ్ ఎంట్రీలు వంటి అన్ని డాక్యుమెంటేషన్ పనులను సమయానికి పూర్తి చేయాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో పారదర్శకత పాటించడంతో పాటు రైతులకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పరిశీలించాలని, రైతుల ప్రయోజనాలనుదృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## బూర్గంపాడు -సారపాక -లక్ష్మీపురంలో మద్యం సిండికేట్ రాజ్యం: ప్రజల్ని దోచుకుంటున్న దందా ఎక్సైజ్ శాఖ అలసత్వం




భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ మే 06(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు, సారపాక, లక్ష్మీపురం ప్రాంతాల్లో మద్యం సిండికేట్ వ్యవస్థ అడ్డుకట్టలేకుండా విస్తరిస్తూ ప్రజల్ని బహిరంగంగా దోచుకుంటోంది. చట్టాలు ఉన్నాయా లేవా అన్నట్టుగా కొందరు గుంపులు మొత్తం సరఫరా, ధరలపై పట్టు సాధించి తమ ఇష్టారాజ్యంగా మద్యం దందాను నడుపుతున్నాయి. అధికారిక ధరలన్నీ కాగితాలకే పరిమితం. నేలమీద మాత్రం బాటిల్‌కు అదనపు వసూళ్లు సాధారణమైపోయాయి. రోజువారీ కూలీలు, పేద కుటుంబాలు తమ కష్టార్జితాన్ని ఈ సిండికేట్ గుంపుల చేతుల్లో పోస్తూ ఆర్థికంగా కుంగిపోతున్నారు. నాణ్యతలేని మద్యం వల్ల ఆరోగ్యాలు దెబ్బతింటున్నా పట్టించుకునే వారు లేరు. ఇంకా దారుణం ఏమిటంటే... ఈ అక్రమ దందాను ప్రశ్నించిన వారిపై, విలేకరులపైనా దురుసు ప్రవర్తన, బెదిరింపులు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంటే చట్టం, మీడియా, ప్రజలన్నింటినీ లెక్కచేయని పరిస్థితి నెలకొన్నట్టే. ఇంత బహిరంగంగా దందా సాగుతున్నా ప్రభుత్వం, ఎక్సైజ్ శాఖ మాత్రం గుడ్లప్పగించి చూస్తుందా? లేక చూస్తూ చూడనట్టే నటిస్తుందా? అన్న అనుమానాలు ప్రజల్లో తీవ్రంగా వ్యక్తమవుతున్నాయి. ఎక్కడ చూసినా "చర్యలు తీసుకుంటాం" అనే మాటలే గానీ, నేలమీద మాత్రం సిండికేట్ రాజ్యం అడ్డంకుల్లేకుండా కొనసాగుతోంది. ప్రజల ఆగ్రహం ఉప్పొంగుతోంది: "ధరల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి" "అక్రమ మద్యం దందాను పూర్తిగా అణచివేయాలి" "బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి" ఇప్పటికైనా అధికారులు మేల్కొని కఠిన చర్యలు తీసుకోకపోతే, ఈ మద్యం సిండికేట్ దందా మరింత పెరిగి సామాన్య ప్రజల జీవనాన్ని పూర్తిగా దెబ్బతీసే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## ఉపాధి హామీ పనుల పర్యవేక్షించిన ఎంపీడీవో

ముధోల్: 06మే(తెలంగాణ పత్రిక)



మండలంలోని అష్ట గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో లవ కుమార్ బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూలీలు చేసిన పనుల వివరాలు హాజరు మాస్టరులను పరిశీలించి సిబ్బందికి వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీంతో సర్పంచ్ రావుల లావణ్య - శ్రీనివాస్ మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం 6 నుండి 11 గంటల వరకు పనులను పూర్తి చేసుకొని ఇంటికి వెళ్లాలన్నారు. ఉపాధి కూలీలకు ఎండ తీవ్రత వల్ల ఉపశమనం కలిగించేందుకు సర్పంచ్ ఆధ్వర్యంలో ఎంపీడీవో చేతులమీదుగా కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం ఎంపీడీవో ను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్, టెక్నికల్ అసిస్టెంట్ యోగేష్, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, మాజీ ఎంపిటిసి సురుగుల పోశెట్టి, అశోక్, లోలం మురళి, అనిల్, మినాజ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంతో పెండింగ్ సమస్యల పరిష్కారం







**-ప్రతి శాఖ గ్రామాలకు వెళ్లి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం**
**-జూన్ 2 నాటికి గృహ జ్యోతి, రేషన్ కార్డులు, ఇతర పథకాల లబ్ధి అందరికీ - కలెక్టర్‌కు మంత్రి ఆదేశం**
**-మంథనిలో టాస్క్ అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం, గార్మెంట్ యూనిట్‌కు శంకుస్థాపన**
**-మహిళల సాధికారతకు ఉపాధి అవకాశాల విస్తరణ**
**-మంథనిలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వంశీకృష్ణ, కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి మే 6 ( తెలంగాణ పత్రిక )

99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంతో పెండింగ్ సమస్యల పరిష్కారం అవుతాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.బుధవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలతో కలిసి మంథని ఆర్‌ఆర్ గార్డెన్, గంగాపురిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొన్నారు.

**-ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ,**

తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు 5 నెలలు పూర్తైన సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద 99 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరించి ప్రభుత్వ పథకాల అమలును మరింత మెరుగుపరచడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఈ 99 రోజుల కార్యక్రమంలో మహిళా సంక్షేమం, విద్యుత్, పౌర సరఫరాలు వంటి అన్ని శాఖలు ప్రజల వద్దకు వెళ్లి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరిస్తాయని తెలిపారు. మంథని నియోజక వర్గంలోని నాలుగు మండలాల్లో సుమారు 26 వేల పేద కుటుంబాలు గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందుతున్నాయని, ఎవరైనా మిగిలి ఉంటే 99 రోజులలోనే వారికి జీరో బిల్లులు వచ్చేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి పేద కుటుంబానికి రేషన్ ద్వారా 6 కిలోల సన్న బియ్యం అందిస్తున్నామని, ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచామని తెలిపారు. ఆదవి సోమనపల్లిలో 25 ఎకరాల్లో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపడుతున్నామని, మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాలు మెరుగుపడ్డాయని పేర్కొన్నారు.నాలుగు మండలాల్లో 18 వేల మంది రైతులు ఎకరాకు రూ.6 వేల రైతు భరోసా పొందుతున్నారని, గత ప్రభుత్వ ఆర్థిక లోపాలను సరిదిద్దుతూ కూడా సంక్షేమ పథకాలను ఆపకుండా అమలు చేస్తున్నామని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తున్నామని, దీనివల్ల మహిళల ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు.మంథనిలో టాస్క్ అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా యువతకు పరిశ్రమలకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలు అందిస్తామని, బీటెక్, ఐటీఐ, డిగ్రీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అలాగే మహిళల కోసం కుట్టు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వారి ఆదాయాన్ని పెంచేందుకు గంగాపురిలో రూ.7.30 కోట్లతో గార్మెంట్ యూనిట్‌కు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఇది పూర్తయిన తర్వాత 400 మంది మహిళలకు ఉపాధి లభిస్తుందని, 4 నెలల్లో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహ రహిత పేదలకు ఇళ్లు అందిస్తున్నామని, రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రతి అర్హుడికి ఇల్లు కల్పిస్తామని తెలిపారు. రేషన్ కార్డులు, గృహ జ్యోతి, రూ.500 గ్యాస్ సిలిండర్ వంటి పథకాలలో మిగిలిన అర్హులందరికీ జూన్ 2 లోపు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

**-పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ,**

గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో జరగని అభివృద్ధిని గత రెండు సంవత్సరాల్లో గణనీయంగా సాధిస్తున్నామని తెలిపారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ సరిగా జరగలేదని, ప్రస్తుతం ప్రజా పాలనలో నాణ్యమైన ఇందిరమ్మ ఇళ్లను గ్రామ స్థాయి వరకు అందిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రస్తుతం అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని, మంథని వంటి ప్రాంతాలకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను తీసుకువచ్చినట్లు తెలిపారు.

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,**

ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడమే కాకుండా ప్రజల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరించి వాటి అమలును మెరుగుపరుస్తోందని తెలిపారు. 99 రోజుల కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వారి సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సురేష్, మున్సిపల్ చైర్మన్ వి. శ్రీనివాస్, మినిమమ్ వేజెస్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, కాచే శశి భూషన్, ఏఎంసీ చైర్మన్ కె. వెంకన్న, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల యాజమాన్యాన్ని చేపట్టాలి

**-ఎంసీ చైర్మన్ సబేరా గౌస్.సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 06, తెలంగాణ పత్రిక




రైతులు పంటలను సాగు చేసేటప్పుడు సేంద్రియ పద్ధతులను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన వ్యవసాయ ఉత్పత్తులు పొందవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సిరిసిల్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ పి మాధవి, డాక్టర్ కే ప్రీతిక రెడ్డి రైతులకు సూచించారు. బొప్పాపూర్ గ్రామం లో ఏర్పాటు చేసిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు మరియు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - రైతు వారోత్సవాలు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా, డాక్టర్ పి మాధవి మాట్లాడుతూ భూసార పరీక్షలు ప్రతి రైతు చేసుకోవలి. రసాయన ఎరువులను తగ్గించడం వలన చీడ పీడల బెడద కూడా తగ్గుతూ నేల సాగు పెరిగి భౌతిక లక్షణాలు మెరుగుపడుతుందన్నారు. ఏఎంసీ చైర్మన్ సబేరా- గౌస్, సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ పచ్చిరొట్ట పంటలను వేసుకొని తమ నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తూ, బావి తరాలకు సారవంతమైన నేలలను అందించాలని ఆశించారు. రైతులకు రైతులు వరి పంటలలో సన్న రకాలను సాగు చేయవచ్చని చెప్పారు ఆర్ఎన్ఆర్ 15048, ఖచీవీ -1638, హెచ్ఎంటి సోనా, జైశ్రీరామ్ వంటి రకాలను సాగు చేయవచ్చు అని సూచించారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాలను పండించి అధిక ఆదాయం పొందవచన్నారు. డాక్టర్ కే ప్రతీక రెడ్డి మాట్లాడుతూ జీరో టిల్లజ్ పద్ధతిలో వరి మాగానులో మొక్కజొన్న, పెసర, మినుము పంటలను సాగు చేస్తూ సాగు భారం తగ్గి మంచి ఆదాయం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ కుమార్, అదనపు వ్యవసాయ సంచలకులు, మార్కెట్ కమిటీ చైర్మన్, జి. రామ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, రాజశేఖర్, వ్యవసాయ అధికారి, ఏఈఓ కె . వెంకటేష్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పి. ఆదిత్య, కె.మెహెర్, గీతాంజలి, సర్పంచ్, మహిళ రైతులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాయి రూప ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ కార్యక్రమం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 06, తెలంగాణ పత్రిక



వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయం ఆవరణంలో సాయిరూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం రోజు న అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు పిల్లీ బాబురావు మాట్లాడుతు వారి పేరు మీద అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ బుధవారం యాచాకులకి పంపిణి చేయడం జరిగింది అలాగే ప్రతి దాతలకు పేరు పేరు నా ధన్యవాదములు ఈ రోజు మాకు సహకరించిన దాతలు పులి రాంబాబు గారి పుట్టినరోజు సందర్భంగా మరియు ట్రస్ట్ సభ్యుడు బోడిగే రాజు రజని పెళ్లి రోజు సందర్భంగా మాకు ఈ కార్యక్రమం సహకరించారు ఈ కార్యక్రమం లో ట్రస్టు కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, ఎద్దండి రాజు, నాగుల విష్ణు ,శివరాత్రి వెంకటేష్, వేముల సతీష్,గౌశీటీ నవీన్ , తదితరులు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాలకు లారీల సంఖ్యను పెంచాలి





-రైస్ మిల్లుల్లో ధాన్యం వేగంగా అన్ లోడింగ్ చేయాలి
-హమాలీల సంఖ్య పెంచాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 06, తెలంగాణ పత్రిక

జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీల సంఖ్యను పెంచాలని కాంట్రాక్టర్ ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామం, వేములవాడ అర్బన్ మండలం అనుపురంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. ఇప్పటిదాకా ఎంత ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారు? రైస్ మిల్లులకు ఎంత తరలించారు? తదితర విషయాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకానికి అనుగుణంగా లారీలు సమకూర్చాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. రైతులకు వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. అకాల వర్షాలు కురిసే ప్రమాదం ఉందని, ధాన్యం తడవకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు.

-హమాలీల సంఖ్య పెంచాలి

బోయినపల్లి మండలం జెగ్గారావుపల్లి గ్రామంలోని సుహాస్ రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం నిలువలు, అన్ లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రైస్ మిల్లర్లు హమాలీల సంఖ్య వెంటనే పెంచాలని, కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని వేగంగా అన్ లోడింగ్ వేగంగా చేయించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఆన్లైన్ ఎంట్రీని పూర్తి చేయాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ అధికారులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరించిన రైతుల ఖాతాల్లో డబ్బులు వేగంగా జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. లారీల ట్రాన్స్పోర్ట్ లు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి అనుగుణంగా వాహనాలను సమకూర్చాలని ధాన్యం తరలింపులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎల్ బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ షరీఫుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు సంప్రదాయ పంటలపై రైతులకు అవగాహన






-సేంద్రియ ఎరువులను ఉపయోగించాలి
-భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలను అందించాలి
-శాస్త్రవేత్తలు మాధవి, సుకృత్ కుమార్

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 06 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి గ్రామ పంచాయతీలో బుధవారం రైతుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్‌కు చెందిన శాస్త్రవేత్తలు డాక్టర్ ఎ. మాధవి (ప్రధాన శాస్త్రవేత్త) మరియు డాక్టర్ టి. సుకృత్ కుమార్ (నేల ఆరోగ్య విభాగం) ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు విలువైన సూచనలు అందించారు.డాక్టర్ ఎ. మాధవి మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను ఉపయోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సేంద్రియ ఎరువుల వాడకం వల్ల నేలలో సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి, నేల సారవంతత మెరుగుపడుతుందని వివరించారు. ముఖ్యంగా చౌడు నేలలలో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు సాధ్యమవుతాయని చెప్పారు. డాక్టర్ టి. సుకృత్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఎరువులు, పురుగుమందులు మరియు కలుపుమందులను అవసరమైన మోతాదులో మాత్రమే వినియోగించాలని సూచించారు. అధికంగా రసాయనాల వినియోగం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటుందని, పర్యావరణానికి కూడా హాని కలుగుతుందని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ సూచించిన వరి వంగడాలను మాత్రమే సాగు చేయాలని,సాగునీటి వినియోగంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. సరైన పద్ధతులు అనుసరిస్తే వ్యవసాయం లాభదాయకంగా మారడంతో పాటు భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలను అందించవచ్చని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి సర్పంచ్ ఆదర్శ్, చెర్లపల్లి ఉప సర్పంచ్ పెంటారెడ్డి, ఏఈఓ మాజిద్ అలీతో పాటు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టెక్నికల్, బ్యాంకింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

-టాస్క్ ఆద్వర్యంలో ఈ నెల 11వ తేదీన బ్యాచ్ లు ప్రారంభం
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 06, తెలంగాణ పత్రిక



సిరిసిల్ల టాస్క్(తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్) రీజనల్ సెంటర్లో టెక్నికల్ కోర్సులు, బ్యాంకింగ్ నందు ఉచిత శిక్షణ అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.డిగ్రీ/బీటెక్ అభ్యర్థులకు ఈ నెల 8వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఓరియెంటషన్ కు హాజరు కావాలని సూచించారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులకు 11 వ తేదీ నుంచి బ్యాచ్ ప్రారంభం అవుతుందని తెలిపారు.టాస్క్ నందు శిక్షణ పొందిన అభ్యర్థులకు మంచి ప్యాకేజీలతో ఉపాధి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిగతా వివరాలకు 9573420718, 7075522671 నంబర్లలో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.




## గ్రామ దేవతల అనుగ్రహంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..
-పూర్ణకుంభంతో స్వాగతం పలికిన వేద బ్రాహ్మణులు..

వీణవంక ప్రతినిధి, మే 6 ( తెలంగాణ పత్రిక).

చల్లూరు గ్రామంలో ఏంతో ప్రతిష్టాత్మకంగా నాలుగు రోజుల సాగుతున్న గ్రామ దేవతల ప్రతిష్టాపన ఉత్సవాలలో బుధవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు.ఈ ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి వేద బ్రాహ్మణులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలుకుతూ, శాలువతో తలపాగా చుట్టి, బ్రాహ్మణ ఆశీర్వాదాన్ని అందజేస్తూ, వేద మంత్రోచ్ఛరణ నడుమ, గ్రామ దేవతల సంకల్ప సిద్ధితో గ్రామ దేవతల ప్రతిష్టాపనకు ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామదేవతల అనుగ్రహంతో గ్రామ ప్రజలందరూ ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని, మళ్లీ రాష్ట్రంలో కెసిఆర్ పాలన రాబోతుందని, గ్రామంలో గ్రామ దేవతల ఉత్సవాలతో పండుగ వాతావరణం ఏర్పడిందని, గ్రామ దేవతల ఆశీర్వాదంతో ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖశాంతులతో, సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ ఉత్సవాలలో గ్రామ సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి,



ఉత్సవ కమిటీ చైర్మన్ వాల బాలకిషన్ రావు, పెద్ది మల్లారెడ్డి,జక్కు నారాయణ, తాంద్ర శంకర్, ఎలుకపెల్లి లక్ష్మణ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి లో ధ్వంసమైన కుడి చెరువు తూము

-ఆయకట్టు కింద 96 ఎకరాల సాగు నీరు అందక ఇబ్బందులు.
-పట్టించు కొన్ని ఇరిగేషన్ అధికారులు
-రైతులు ఆగ్రహం



వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 06 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలోని కుడిచెరువు తూము పూర్తిగా ధ్వంసమైందని ఆయకట్టు రైతులు తెలిపారు. గతంలో మిషన్ కాకతీయ పథకంలో ఈ చెరువుకు మరమ్మతులు జరగ్గా తూమును కాంట్రాక్టర్ రిపేరు చేయకపోవడంతో కొద్ది రోజులకు కట్ట కుంగి తూము ధ్వంసమై చెడిపోయిందని రైతులు తెలిపారు. దీంతో తూము ద్వారా సక్రమంగా సాగునీరు రాకపోవడంతో చెరువు ఆయకట్టు 96 ఎకరాలకు నీరు అందడం లేదని రైతులు తెలిపారు. పలుమార్లు ఇరిగేషన్ శాఖ అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపించారు. ఈ విషయమై జిల్లా స్థాయి ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశామని అధికారులు స్పందించి తూము మరమ్మతులకు నిధులు మంజూరు చేసి తమ సమస్యలు తీర్చాలని ఆయకట్టు రైతులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ఉమ్మడి మెదక్ జిల్లా నిరుద్యోగ యువత కోరకు సంగారెడ్డి తారా డిగ్రీ కాలేజ్ లో మెగా జాబ్ మేళా

-జిల్లాలో గల గ్రామాలలో ఉన్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.
-జాబ్ మేళా పోస్టర్ను ఆవిష్కరించిన కలెక్టర్
-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 06 మే

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో తేదీ 08-05-2026 రోజున ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాతిప్రాదికన సంగారెడ్డి జిల్లా లో గల తారా డిగ్రీ కాలేజ్ లో మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుంది. దీనికి సంబంధించిన పోస్టర్ను కలెక్టర్ ఆవిష్కరించారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గల ఎంపిడిఓ లు పంచాయత్ సెక్రటరీల ద్వారా గ్రామాలలో చాటింపు చేయించాలని, మెదక్ జిల్లాలో గల గ్రామాలలో ఉన్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. satg.telangana.gov.in/prajapalana 3 వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకొని 08-05-2026 రోజున సంగారెడ్డి జిల్లా లో గల తారా డిగ్రీ కాలేజ్ లో జరిగే మెగా జాబ్ మేళాలో పాల్గొనాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ ఎల్లయ్య , జజుూ, జిల్లా పరిషత్, యాదయ్య గారు, జిల్లా పంచాయత్ అధికారి, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రమేష్ గంగాల , ఉపాధి కల్పన అధికారి రామరాజు , పరిశ్రమల శాఖ అధికారి ప్రకాశరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు, ఎంపిడిఓ లు, తహసీదార్లు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

ముధోల్: 06మే(తెలంగాణ పత్రిక)



ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యం పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని విట్టోలి సర్పంచ్ కాలేవార్ రుచిత -దిగంబర్ అన్నారు. బుధవారం మండలంలోని విట్టోలి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. దళారి వ్యవస్థ నిర్మూలించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర దక్కుతుందన్నారు. దీంతో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారన్నారు.అదే విధంగా కారేగాం గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్, అధికారులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివరాజ్, బ్యాంక్ మేనేజర్ రిచా రాణి, పీఏసీఎస్ సీఈఓ భూమయ్య, ఏఈవో రిషి కేష్,రైతులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వందల ఏళ్ల కిందటి శివాలయం ధ్వంసం

-మట్టి కోట శివాలయాన్ని ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో కూల్చివేయడం హిందూ సమాజంపై జరిగిన దాడి
-ఖానాపూర్ మండలం అశోక్ నగర్‌లో కాకతీయుల నాటి పురాతన శివాలయం కూల్చివేత
- కలెక్టర్ తక్షణమే స్పందించాలి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట మే 06 తెలంగాణ పత్రిక



కాకతీయ చక్రవర్తి ప్రతాపరుద్రుడు నిర్మించిన, 700-800 ఏళ్ల చరిత్ర కలిగిన అశోక్ నగర్ మట్టి కోట శివాలయాన్ని ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పేరుతో కూల్చివేయడం హిందూ సమాజంపై జరిగిన దాడి. దీనిని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తీవ్రంగా ఖండిస్తున్నారు. పురావస్తు శాఖ, దేవాదాయ శాఖ అధికారులారా, సిగ్గుందా? చారిత్రక సంపదను, హిందువుల మనోభావాలను కాపాడాల్సిన మీరు నిద్రపోతున్నారా? ఒక పురాతన ఆలయాన్ని కాంట్రాక్టర్ కూల్చేస్తుంటే మీ కళ్ళు మూసుకుపోయాయా? మీ నిర్లక్ష్యం, చేతగానితనం వల్లనే ఈ రోజు మన వారసత్వ సంపద నేలమట్టం అయింది.

-జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి:

వరంగల్ జిల్లా కలెక్టర్ వెంటనే సంఘటనా స్థలమైన అశోక్ నగర్ మట్టి కోటను స్వయంగా పరిశీలించి, హిందువుల మనోభావాలను గౌరవించి న్యాయం చేయాలని డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు. ఇకపై ఒక్క క్షణం కూడా ఆలస్యం చేస్తే ప్రజాగ్రహం చవిచూడక తప్పదు అని హెచ్చరించారు. డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అల్టిమేటం:రెండు రోజుల గడువు: ఈ దుర్మార్గానికి కారణమైన కాంట్రాక్టర్ వెంటనే హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి. కూల్చిన చోటే, అదే శిల్పకళతో శివాలయాన్ని పునర్నిర్మించాలి. ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను వెంటనే మరో ప్రభుత్వ స్థలానికి మార్చాలని ఆలయ భూమిలో ఒక్క రాయి కూడా కదల్చడానికి విలులేదు అని అన్నారు, ఆలయానికి చెందిన 14 ఎకరాల భూమి రికార్డులను ప్రభుత్వం వెంటనే సీజ్ చేసి,దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావాలి.

-తీవ్ర హెచ్చరిక:

రెండు రోజుల్లో మా డిమాండ్లు నెరవేర్చకపోతే, ఆ కాంట్రాక్టర్ ఇంటిని, ఈ అరాచకానికి వత్తాసు పలుకుతున్న కాంగ్రెస్ నాయకుల ఇళ్లను బీజేపీ ఆధ్వర్యంలో వేలాది మంది కార్యకర్తలతో ముట్టడిస్తాం. అభివృద్ధి పేరుతో హిందూ ఆలయాల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. అభివృద్ధి మాకు వద్దని కాదు. కానీ మా సంస్కృతిని, చరిత్రను, దేవాలయాలను కూల్చి చేసే అభివృద్ధి మాకు అవసరం లేదు. కలెక్టర్ వెంటనే స్పందించి న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం తప్పదు.జై శ్రీరామ్ ధర్మో రక్షతి రక్షితః డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ప్రధాన కార్యదర్శి, బీజేపీ వరంగల్ జిలా

# నేడు సింగిల్ విండో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్న గురువయ్య గౌడ్

మే 06 తెలంగాణ పత్రిక చారకొండ



నాగర్కర్నూల్ జిల్లా చారకొండ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా జెల్ల గురువయ్య గౌడ్ మరోసారి బాధ్యతలు స్వీకరించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలకవర్గాల ఎంపిక చేపట్టే వరకు పాత పాలకవర్గాలనే కొనసాగించాలని హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో గురువారం ఉదయం 10 గంటలకు సింగిల్ విండో కార్యాలయంలో ఆయన చైర్మన్‌గా బాధ్యతలు చేపడుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గురువయ్య గౌడ్ మాట్లాడుతూ... రైతుల సంక్షేమానికి, సహకార వ్యవస్థ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. గత కాలపరిమితిలో రైతుల భాగస్వామ్యంతో ప్యాక్స్ చేసిన అభివృద్ధిని కొనసాగిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి పాలకవర్గ సభ్యులందరి సహకారంతో ముందుకెళ్తామని పేర్కొన్నారు. బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి మండల పరిధిలోని రైతులు, ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల నేతలు, వ్యాపారులు హాజరు కావాలని కోరారు.

# వరి ధాన్యం కొనుగోలులో అదనపు తూకం దోపిడీతో రోడ్డెక్కిన అన్నదాత







-జనగామ -- సూర్యాపేట రాష్ట్ర రహదారిలోని మన్ పహాడ్ వద్ద రెండు గంటలు రాస్తారోకో..

దేవరుప్పుల, ఏప్రిల్ 6 (తెలంగాణ పత్రిక)

మండలంలోని మన్ పహాడ్ గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అదనంగా తూకం వేస్తూ దోపిడీ చేస్తున్నారని ఆరోపణతో ఆగ్రహించిన అన్నదాత బుధవారం రోడ్డెక్కారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గత కొన్ని రోజులుగా 7,000 బస్తాలు రైతుల ధాన్యాన్ని తూకం వేసి రైస్ మిల్లర్లకు చేరవేశారు. ధాన్యం తూకం బస్తా తో కలిపి గత కొన్ని రోజులుగా 41 కేజీ తూకం వేసి కేజీ తరుగు తీసి రైస్ మిల్లులకు పంపారు. ఈ నేపథ్యంలో గత రెండు రోజులుగా బస్తాకు ఒక్కంటికి 42 కేజీలు తూకం వేస్తూ రెండు కేజీలు నిర్వాహకులు తరుగు తీస్తున్నారు. ఇదేంటి అని ప్రశ్నిస్తే అది అంతే అంటూ సెలవిస్తూ సరైన సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారు. 41 కేజీలు తూకం వేస్తే క్వింటాలుకు రెండున్నర కేజీలు తరుగు తీసేది. ప్రస్తుతం 42 కేజీలు తూకం వేస్తూ క్వింటాలుకు ఐదు కేజీలు తరువు తీస్తున్నారు. దీంతో రైతులు క్వింటాలు ధాన్యం తూకం వేస్తే సుమారు రూపాయలు 120 మేర నష్టపోతున్నారు. దీంతో ఆగ్రహించిన అన్నదాతలు జనగామ- సూర్యాపేట రాష్ట్ర రహదారిపై రోడ్డు ఎక్కి బైఠాయించారు. సుమారు రెండు గంటల పాటు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. వీరికి మద్దతుగా దేవరుప్పుల సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రైతులను నష్టపరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రెండు గంటల పాటు రైతులు రోడ్డెక్కి బైఠాయించి అధికారులు వచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేసినప్పటికీ సంఘటన స్థలానికి సంబంధిత అధికారులు రాకపోవడం నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టుగా కనిపించింది. దేవరుప్పుల ఎస్సై ఊర సృజన్ కుమార్ ఘటనా స్థలానికి వచ్చి ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బందులు తలెత్తవద్దని ధర్నా విరమించాలని కోరటంతో అక్కడి నుంచి రైతులు పక్కకు తప్పుకున్నారు. కిలోమీటర్ల మేర రాష్ట్ర రహదారిపై అనేక వాహనాలు నిలిచిపోయాయి. నిర్వాహకులు నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వటంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని రైతుల కోరారు. తాము నష్టపోకుండా చూడాలని అదనపు తూకం దోపిడి మానేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# క్రీడా శాఖ డిప్యూటీ డైరెక్టర్ కు ఘన సత్కారం





-యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో ప్రతి ఒక్కరు భాగం కావాలని పిలుపునిచ్చిన క్రీడా శాఖ డిడి

పెద్దపల్లి, ప్రతినిధి మే 6 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ డిప్యూటీ డైరెక్టర్ గుగులోతు అశోక్ కుమార్ ను పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ లోనీ సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. బుధవారం పెద్దపల్లి పర్యటనకు వచ్చిన ఆయన సుల్తానాబాద్ లో పర్యటించారు. డిప్యూటీ డైరెక్టర్ గా నియామకమైన తర్వాత తొలిసారిగా సుల్తానాబాద్ రావడంతో ఆయనకు సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఘన స్వాగతం పలికింది. స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ ఆయన కు పుష్ప గుచ్చాన్ని అందించి పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. చిన్న వయసులోనే డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి పొంది యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో క్రీడా రంగాన్ని అభివృద్ధి చెందేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నారన్నారు. అందులో భాగంగానే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు కంచుకోట సుల్తానాబాద్ అని కొనియాడారు. ఇక్కడి నుంచి ఎందరో క్రీడారంగంలో ఉన్నత స్థాయికి ఎదిగారని జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో రాణించిన ఘనత సుల్తానాబాద్ కిదక్కిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శులు ఉపాధ్యక్షులు అమిరిశెట్టి తిరుపతి, అంతటి శంకరయ్య, బైరగోని రవీందర్ గౌడ్, తెలంగాణ ఒలంపిక్ సంఘం సభ్యులు సిలివేరి మహేందర్, ఖేలో ఇండియా కోకో కోచ్ గెల్లు మధుకర్ యాదవ్, శెట్టి శ్రీనివాస్, సిలివేరి రాము, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కమ్యూనిస్టులు

-ధాన్యం ఎగుమతులు చేయకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరిక

దేవరుప్పుల, ఏప్రిల్ 6 (తెలంగాణ పత్రిక):



సివిల్ సప్లై అధికారులు కాంట్రాక్టర్ తో లాలూచీ పడుతూ ధాన్యం ఎగుమతుల విషయంలో జాప్యం వహిస్తున్నారని కమ్యూనిస్టులు మండిపడ్డారు. బుధవారం మండల కేంద్రంలోని దేవ రుప్పుల, కామారెడ్డి గూడెం తో పాటు పలు గ్రామాల్లో పిఎసిఎస్ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిపిఐ ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఆది సాయన్న మాట్లాడుతూ దేవరుప్పుల మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీల కొరతపై జిల్లా వ్యాప్తంగా రైతుల ఎక్కడికక్కడ రహదారులు దిగ్బంధనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్, సివిల్ సప్లై అధికారుల నిర్లక్ష్యంపై ఆయన మండిపడ్డారు. లారీ కాంట్రాక్టర్ తో లాలూచీ పడుతున్న సివిల్ సప్లై అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. మండలంలో పిఎసిఎస్ ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ప్రారంభించి 20 రోజులు గడుస్తున్నప్పటికీ ధాన్యం కొనుగోలు, ఎగుమతులు ఓపందుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కావాలనే ఉద్దేశపూర్వకంగా రైతులను ఇబ్బందుల గురి చేస్తున్నారని దుయ్యబట్టారు. గత నెల రోజుల నుండి తేమ లేని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పటికీ కాంటాలు వేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. దీంతో రైతాంగం దిక్కుతోచని స్థితిలో కొట్టు మిట్టాడుతున్నారన్నారు. ఆన్లైన్ విధానాన్ని రద్దుచేసి గత ఏడాది కొనుగోలు చేసిన విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లారీల కొరత ఉన్న నేపథ్యంలో గ్రామాల్లో ట్రాక్టర్లు విరివిగా ఉన్నాయని, వాటి ద్వారా అయినా ధాన్యం మహిళలకు తరలించాలని ఆయన సూచించారు. వానకాలం సమీపిస్తున్నందున వర్షాలు పడితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి సొప్పరి సోమయ్య, జిల్లా నాయకులు బిల్లా తిరుపతి రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శిజీడి ఎల్లయ్య, నాయకులు బెజగం చంద్రయ్య, రైతులు బాష్పాక రాములు, వంగూరు వెంకన్న, ఎండి అబ్బాస్, ఐలయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల దిశగా మెగా జాబ్ మేళా







-యువత నైపుణ్యాభివృద్ధి ద్వారానే ఉపాధి సాధ్యం
-టాస్క్, ఏటీసీ, స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఆధునిక నైపుణ్యాల పెంపు
-మెగా జాబ్ మేళాలో 77 కంపెనీలు -- 4 వేల ఉద్యోగ అవకాశాలు
-పెద్దపల్లిలో టాస్క్ ద్వారా శిక్షణ పొందిన 261 మంది మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు
-డీఈఈటీ ద్వారా యువతకు ఉద్యోగ అనుసంధానం -- నమోదు కావాలని సూచన
-పెద్దపల్లిలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు.ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి మే-06 ( తెలంగాణ పత్రిక )

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల దిశగా మెగా జాబ్ మేళా నిర్వహిస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.బుధవారం పెద్దపల్లి పట్టణంలోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్‌లతో కలిసి పాల్గొన్నారు.

-ఈ సందర్భంగా మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ,

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాల సృష్టిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ నాలెడ్జ్ సెంటర్లు ఉండగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా పెద్దపల్లిలో టాస్క్ రీజినల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో టాస్క్ ద్వారా శిక్షణ పొందిన అనేక మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందగా, 261 మంది ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీల్లో ఉపాధి పొందినట్లు పేర్కొన్నారు.నైపుణ్యాలు ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయని, మంత్రి, ఎమ్మెల్యేల పట్ల గౌరవం ఉన్నప్పటికీ యువతకు తగిన నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగాలు రావని స్పష్టం చేశారు. ఇంజినీరింగ్, ఎంసీఏ, ఎంఏ మ్యాథ్స్, ఎంఏ ఫిజిక్స్ వంటి విద్యార్హతలు ఉన్నా పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగాలు సాధ్యం కాదని యువత గుర్తుంచుకోవాలని సూచించారు.ఈ రోజు నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 77 కంపెనీలు పాల్గొని 4 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడానికి ముందుకు వచ్చాయని, అయితే 1500 మంది మాత్రమే షార్ట్‌లిస్ట్ అయ్యారని తెలిపారు. గోల్డ్ మెడలిస్ట్‌లు అయినా సరే సాఫ్ట్ స్కిల్స్, ప్రెజెంటేషన్ స్కిల్స్ లేకపోతే పరిశ్రమలకు పనికిరావని పేర్కొన్నారు. యువతకు తగిన నైపుణ్యాలు కల్పించేందుకు స్కిల్ యూనివర్సిటీ, ఏటీసీ సెంటర్లు, టాస్క్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు పేర్కొంటూ, ప్రైవేట్ రంగంలో కూడా ఉపాధి అవకాశాలు పెంచేందుకు భారీ పెట్టుబడులను తీసుకువస్తున్నామని తెలిపారు. నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలనుకునే పెద్దపల్లి యువతకు స్కిల్ యూనివర్సిటీలో అవకాశాలు కల్పించి ఉపాధి కల్పించడం తన బాధ్యత అని మంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (ఢీ ఈ ఈ టీ ) దేశంలోనే ప్రత్యేకమైన వేదికగా ఉందని, ఇందులో నమోదు చేసుకుంటే అభ్యర్థుల నైపుణ్యాలను విశ్లేషించి తగిన పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఈ వేదికలో నమోదు కావాలని సూచించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రూప్ పరీక్షలను సక్రమంగా నిర్వహించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. యువత నూతన సాంకేతికతలను ఆచరించి తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచిస్తూ, యువత సంక్షేమం కోసం ప్రతి నిమిషం పనిచేసే ప్రభుత్వం ఇదేనని పేర్కొన్నారు.

-పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ,

తెలంగాణ ఏర్పడిన తర్వాత నిరుద్యోగ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని బీఆర్ఎస్ హామీ ఇచ్చినా అమలు కాలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు ఒక లక్ష ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం సాంకేతిక రంగంలో వేగంగా మార్పులు జరుగుతున్నాయని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ వంటి కొత్త అవకాశాలు వస్తున్నాయని పేర్కొన్నారు. విద్య, పరిశ్రమల అవసరాలు, ఉద్యోగ నైపుణ్యాల మధ్య సరిపోలిక సాధించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, టాస్క్‌ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో ఉన్నత ప్రమాణాలు పాటిస్తున్నామని, ప్రతి విద్యార్థి, నిరుద్యోగ యువత ప్రభుత్వం అందిస్తున్న టాస్క్, ఏటీసీ వంటి వనరులను సద్వినియోగం చేసుకుని మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలను సాధించాలన్నారు.

-ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ,

రెండు సంవత్సరాల క్రితం పెద్దపల్లిలో టాస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టాస్క్ ద్వారా శిక్షణ పొందిన 261 మంది యువత ప్రస్తుతం ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీల్లో అధిక వేతనాలతో ఉద్యోగాలు పొందారని చెప్పారు. అలాగే పెద్దపల్లిలో వీ-హబ్ ను కూడా ఏర్పాటు చేసి, స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు పెద్దపల్లి జిల్లాలో మెగా జాబ్ మేళాను పరిశ్రమల శాఖ, టాస్క్ సహాకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. 77 కంపెనీల వరకు మెగా జాబ్ మేళాలో రిజిస్టర్ కావడం జరిగిందని, ఐటీ, బిపిఓ, మార్కెటింగ్, ఉత్పత్తి రంగం వంటి వివిధ రంగాలలోని కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తున్నారని కలెక్టర్ తెలిపారు.నేడు జరిగిన జాబ్ మేళా కార్యక్రమంలో 1200 మంది విద్యార్థులు షార్ట్ లిస్ట్ కావడం జరిగిందని, 647 మల్లీ యువతకు అపాయింట్మెంట్ ఆర్డర్లు సిద్ధం చేశామన్నారు. అగ్ని వీర్, పోలీస్ ఉద్యోగుల ఎంపికలో ఆసక్తిగల నిరుద్యోగ యువతకు పెద్దపల్లి జిల్లాలో ప్రత్యేకంగా అవసరమైన శిక్షణ కార్యక్రమాలను అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మెగా జాబ్ మేళాను సమర్థవంతంగా నిర్వహించడంలో సహకరించిన డీఈఈటి, టాస్క్, ఐటీ శాఖ అధికారులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

-రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,

గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని, కొంతమంది ఆత్మహత్యలకు కూడా పాల్పడిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయడంతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోందని తెలిపారు.యువత సంక్షేమంతోనే "తెలంగాణ రైజింగ్" సాధ్యమవుతుందని, యువతకు మంచి భవిష్యత్తు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చినా అమలు కాలేదని, బీఆర్ఎస్ కూడా అనేక హామీలు ఇచ్చినా అమలు చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం, మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో అనేక కంపెనీలను తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు.రామగుండం ప్రాంతంలో సుమారు 30 వేల మంది గ్రాడ్యుయేట్లు ఉన్నారని, అక్కడ కూడా మెగా జాబ్ మేళాను నిర్వహించాలని మంత్రి గారిని కోరారు. సింగరేణి, ఎన్‌టీపీసీ వంటి సంస్థలు, ప్రభుత్వం కలిసి రామగుండంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్యాంకుల భద్రతపై అవగాహన సమావేశం







-అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం ఇవ్వాలి
-ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 06 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని బ్యాంకు మేనేజర్లు, గోల్డ్ లోన్ సంస్థల మేనేజర్లతో కలిసి భద్రతపై అవగాహన సమావేశం నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల్లో భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సీసీటీవీ కెమెరాలు, ఆటోమేటిక్ అలారం సిస్టమ్స్, యాక్సెస్ కంట్రోల్ వంటి ఆధునిక భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, మెటల్ డిటెక్టర్లు అమర్చాలని పేర్కొన్నారు. బ్యాంకుల్లో భద్రతా లోపాలను గుర్తించేందుకు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ బృందాలు జిల్లాలోని బ్యాంకులను తనిఖీ చేసి సీసీటీవీ వ్యవస్థలు, అలారం సిస్టమ్స్, భద్రతా సిబ్బంది పనితీరును సమీక్షించనున్నాయని, గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని బ్యాంకు యాజమాన్యానికి సూచించారు. బ్యాంకుల వద్ద అర్మ్డ్ గార్డులు, ఏటీఎం కేంద్రాల వద్ద సెక్యూరిటీ గార్డులను తప్పనిసరిగా నియమించుకోవాలని తెలిపారు. పని చేయని సీసీటీవీలను ఎప్పటికప్పుడు బాగు చేయించి, అవసరమైతే కొత్తవి ఏర్పాటు చేయాలని సూచించారు. అలారం సిస్టంను స్థానిక పోలీస్ స్టేషన్‌తో అనుసంధానం చేయాలని, మోషన్ సెన్సార్ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు డయల్ చేయాలని సూచించారు. ఇటీవల జరుగుతున్న దోపిడీ ఘటనలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై కూడా ప్రజల్లో అవగాహన పెంపు అవసరమని తెలిపారు. బ్యాంకు అధికారుల పేరుతో ఫోన్ చేసి ఓటీపీలు, వ్యక్తిగత సమాచారం అడిగే మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డియస్పి లు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐ లు సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, బ్యాంక్ మేనేజర్ల్ పాల్గొన్నారు.

# గ్రామాల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి



-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ,మే 06, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం తాడ్వాయి మండలం ఏండ్రియాల్ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో అందుబాటులో ఉన్న తాగునీటి వనరులు, మౌలిక సదుపాయాలను పరిశీలించి సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని మంచి నీటి వనరులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో 3 మంచి నీటి ట్యాంకులు, 4 బోరు బావులు, పంప్ సెట్లు అందుబాటులో ఉన్నట్లు అధికారులు వివరించారు. అలాగే గ్రామంలో మొత్తం 396 ఇంటి ఇంటి నల్ల కనెక్షన్లు ఉన్నట్లు తెలిపారు.మిషన్ భగీరథ పథకం కింద ప్రతి రోజు తాగునీటి సరఫరా ఎలా జరుగుతోందని జిల్లా కలెక్టర్ సర్పంచ్‌ను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలకు నిరంతరాయంగా, నాణ్యమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాల్లో నీటి వనరుల నిర్వహణ, సరఫరా వ్యవస్థపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరత అధికారి సంబంధిత శాఖల అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఓల్డ్ టీం ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ నందు చలివేంద్రం మజ్జిగ,ఫ్రూట్స్, పంపిణీ



మిర్యాలగూడ ప్రతినిధి//మే 6:(తెలంగాణ పత్రిక):-

వాసవి క్లబ్ గ్రేటర్ మిర్యాలగూడ ఓల్డ్ టీం ఆధ్వర్యంలో "సేవారత్న అవార్డు" గ్రహీత వి ఎన్.సిల్వర్ కేసీజీఫ్ మిర్యాల శత్రయ్య పర్యవేక్షణ లో ఈ రోజూ ఆర్టీసీ బస్టాండ్ నందు గల చలివేంద్రం నందు వాసవి క్లబ్ గ్రేటర్ ఎక్సక్యూటివ్ మెంబర్ ప్రముఖ వ్యాపారవేత్త చల్ల భాస్కర్ కవిత పెండ్లిరోజు సందర్భంగా వారిచే ఫ్రూట్ కటింగ్ చేయించి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రయాణికులకు మరియు పాదాచారులకు "చల్లని మజ్జిగ "ఫ్రూప్ట్స్", చల్లని పూరీఫెడ్ మినరల్ వాటర్ వినియోగం చేసినాము. అన్ని దానంల కన్నా జలధానం మిన్న " మండు వేసవిలో ప్రయాణికులకు ఊప శమనం కలుగచేసి వారి దాహర్తి ని తీర్చుటకై చల్లని వాటర్ పంపిణి చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజూ ఊదయం నుండి సాయంత్రం వరకు దాదాపు 8,000 మందికి చల్లని పూరీఫెడ్ మినరల్ వాటర్ వినియోగం చేయుచున్నాము. ఈకార్యక్రమం లో గెస్ట్ గా సూర్యాపేట వనిత, క్లబ్ ఫస్ట్ ప్రెసిడెంట్ మిట్టపల్లి శ్రీదేవి, ఫస్ట్ ప్రెసిడెంట్ మంచుకొండ శ్రీనివాస్, 2026 గ్రేటర్ ప్రధాన కార్యదర్శి బచ్చు ఆదినారాయణ, వైస్ ప్రెసిడెంట్ గోనుగుంట్ల జనార్ధన్, గుండా మల్లయ్య, జాయింట్ సెక్రటరీ మాశెట్టి ఉపేందర్, ఊప్పల ప్రకాష్ రాయిని లవకుమార్ మరియు అత్యధిక సంఖ్యలో వాసవి క్లబ్ సభ్యులు పాలుగోన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ,మే 06, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)



కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం ఏంద్రియల్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను బుధవారం కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. గ్రామంలోని లబ్ధిదారురాలు పడమటి కౌసల్య నిర్మించుకుంటున్న ఇంటి పనులను సందర్శించి నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన కలెక్టర్, ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువులోగా ఇళ్లను పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేసుకోవాలని తెలిపారు. లబ్ధిదారురాలు పడమటి కౌసల్యను కలెక్టర్ ఇంతకు ముందు ఎక్కడ నివాసం ఉండేవారని, ప్రస్తుతం ఎదుర్కొంటున్న పరిస్థితులు, ఇంటి నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో సొంత ఇల్లు కల నెరవేరుతోందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాల్లో గుడిసెలు లేకుండా, ప్రతి కుటుంబం పక్కా ఇంటిలో నివసించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గుడిసెలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ విజయపాల్, సంబంధిత అధికారులు, ఎమ్మార్వో గ్రామ సర్పంచ్ స్థానికులు పాల్గొన్నారు.

## అయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ,మే 06, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా తాడ్వాయ్ మండలం ఏంద్రియల్ గ్రామ శివారులో రైతు బొక్క హన్మాండ్లు మూడున్నర ఎకరాలలో సాగు చేస్తున్న అయిల్ ఫామ్ తోటను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు. తోటలో మొక్కల పెరుగుదల, నిర్వహణ విధానాలు, సాగు పద్ధతులను పరిశీలించిన కలెక్టర్ పంట అభివృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు బొక్క హన్మాండ్లు మాట్లాడుతూ, 2022 సంవత్సరంలో మూడున్నర ఎకరాలలో అయిల్ ఫామ్ పంటను ప్రారంభించినట్లు తెలిపారు. మూడున్నర ఎకరాలలో అయిల్ ఫామ్‌తో పాటు అంతర్ పంటలుగా కూరగాయలు, సోయా, ఆకుకూరలు, పండ్ల తోటలను సాగు చేస్తూ ఏడాదికి సుమారు రూ.1.20 లక్షల ఆదాయం పొందుతున్నట్లు తెలిపారు. అయిల్ ఫామ్ సాగుకు ఉద్యానవన శాఖ ద్వారా గత నాలుగు సంవత్సరాలుగా ఎకరానికి రూ.4,200 చొప్పున సబ్సిడీ అందించడంతో పాటు డ్రిప్ పరికరాలు కూడా మంజూరు చేసినట్లు రైతు వివరించారు. ప్రభుత్వ సహకారంతో సాగు ఖర్చులు తగ్గి, దిగుబడి పెరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం అయిల్ ఫామ్ పంట ధర టన్నుకు సుమారు రూ.23,000 ఉండగా, ఎకరానికి 10 నుంచి 12 టన్నుల వరకు దిగుబడి ఉంటుందని రైతు ఆనందం వ్యక్తం చేశారు. దీర్ఘకాలికంగా లాభదాయకమైన పంటగా అయిల్ ఫామ్ రైతులకు మంచి ఆదాయ వనరుగా మారుతోందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్ డిమాండ్ ఉన్న వాణిజ్య పంటలు, అంతర్ పంటల సాగు ద్వారా రైతులు ఆదాయాన్ని పెంచుకోవచ్చని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, సాంకేతిక సలహాలను వినియోగించుకొని మరిన్ని రైతులు అయిల్ ఫామ్ సాగుపై ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, ఎంపీవో, సర్పంచ్ సంబంధిత శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలల రక్షణ యంత్రాంగాన్ని మరింత సమర్థవంతంగా పనిచేసేలా చూడాలి





-బాలల హక్కులను కాలరాస్తే ఉపేక్షించం
-రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 06 మే

బుధవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో ఉమ్మడి మెదక్ జిల్లా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మెదక్ ,సిద్దిపేట,సంగారెడ్డి జిల్లాలో బాలకార్మిక వ్యవస్త, బాల్య వివాహాలు,డ్రగ్స్ నియంత్రణ,కిశోర బాలికల ఆరోగ్య అవగాహన ,విద్య అవగాహన, పాఠశాలల్లో డ్రాప్ ఔట్ తగ్గించడం, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు, హాస్టల్లో ఫుడ్ పాయిజన్ సంఘటనలు, సాధారణ ప్రసవాలు, పోక్సో కేసుల నమోదు వివరాలు, అతి ప్రమాద మైనర్ డ్రైవింగ్ అనే అంశాలపై ఉమ్మడి జిల్లా అధికారులనుంచి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ రాష్ట్రకమిషనర్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ బాలలు సురక్షితంగా, ఆరోగ్యంగా, గౌరవప్రదంగా ఎదగడానికి అవసరమైన అన్ని హక్కులను కాపాడటం ప్రభుత్వంతో పాటు సమాజం మొత్తం బాధ్యత అని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్పర్సన్ స్పష్టం చేశారు. బాలల హక్కుల ఉల్లంఘన ఎక్కడ జరిగినా, ఎలాంటి ఒత్తిడులు ఉన్నా కూడా కమిటీ కఠిన చర్యలు తీసుకుంటుందని ఆమె గట్టిగా హెచ్చరించారు. చిన్నారులు మన సమాజానికి భవిష్యత్తు బలమైన స్థంభాలు. వారి శారీరక, మానసిక, భావోద్వేగ వికాసానికి అనుకూల వాతావరణం కల్పించడం అత్యవసరం. అయితే ఇటీవల కొంతమంది బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తూ బాలలపై దౌర్జన్యాలు, బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, విద్యా హక్కుల నిర్లక్ష్యం వంటి ఘటనలు చోటు చేసుకోవడం ఆందోళనకరం అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జిల్లాలో బాలల రక్షణ యంత్రాంగాన్ని మరింత సమర్థవంతంగా పనిచేసేలా సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. పాఠశాలలు, హాస్టళ్లు, బాలల సంరక్షణ గృహాలు, అనాథాశ్రమాలు వంటి ప్రదేశాల్లో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహిస్తూ, చిన్నారుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నామని వెల్లడించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతీ ఒక్కరూ బాలల హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు వందనా గౌడ్, చందన, సరిత, అపర్ణ, అగర్వాల్, వచన్ కుమార్ సిద్దిపేట డిఆర్ఓ నాగరాజమ్మ , మెదక్ అడిషనల్ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ సిద్దిపేట అడిషనల్ ఎస్పీ ఉమ్మడి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బ్యాంకుల,సహకార సంఘాల ద్వారా అందించే రుణాలను, సేవలను రైతులు సద్వినియోగ పరుచుకోవాలీ





-వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 05 మే

రైతులు బ్యాంకుల ద్వారా, సహకార సంఘాల ద్వారా అందించే రుణాలను, సేవలను సద్వినియోగ పరుచుకోవాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాలు లో భాగంగా మూడవ రోజు 06-05-2026 బుధవారం నాడు నర్సాపూర్‌లోని మార్కెట్ యార్డులో బ్యాంకు ద్వారా దీర్ఘకాలిక,స్వల్పకాలిక రుణాలు, సహకార సంఘాలు - ఎఫ్. పీ. ఓ ల ద్వారా రైతులకు సేవలు, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి అదనపు కలెక్టర్ మెంచు నగేష్ విచ్చేశారు. డైరెక్టర్ గోపి మాట్లాడుతూ రైతులు బ్యాంకుల ద్వారా, సహకార సంఘాల ద్వారా అందించే రుణాలను, సేవలను సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. గత దశాబ్ద కాలం నుండి పోల్చుకుంటే ఇప్పుడు తెలంగాణలో వరి సాగు మరియు యూరియా వాడకం అనేది రెట్టింపు అయిందని తెలపడం జరిగింది. కావున రైతులు తప్పనిసరిగా మట్టి పరీక్షలు చేయించుకొని సిఫారసు చేయబడిన ఎరువులను మోతాదులో మాత్రమే వాడవలసిందిగా కోరారు. రైతు గుర్తింపు కార్డు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మరియు వ్యవసాయ శాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంట మార్పిడి పనిచేసుకొని తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడిలొచ్చే పంటలను సాగు చేయాలని కోరారు. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందేందుకు సహకార సంఘాల కృషి ఎంతో ఉందని, రైతుల సంక్షేమానికి రుణాలు ఇవ్వడం, సబ్సిడీకి విత్తనాలు, ఎరువులు అందజేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని నేలను కాపాడుకోవాలంటే ఆర్గానిక్ వ్యవసాయంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. జిల్లా పిఎండిడీకేవై కు ఎంపికవడంతో రైతులు వ్యవసాయం, అనుబంధ రంగాల్లో చెప్పుకోదగ్గ ప్రగతి సాధించే అవకాశం ఉందన్నారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి - దేవ్ కుమార్ జిల్లా కోపరేటివ్ ఆఫీసర్, లీడ్ బ్యాంకు మేనేజర్, మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ గారు, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ గారు, ధర్మారెడ్డి ,వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘాల అధికారులు, వివిధ బ్యాంక్ మేనేజర్లు, వివిధ గ్రామాల్లో సర్పంచ్లు, ఉప సర్పంచ్లు,రైతు రక్షణ సమితి అధ్యక్షుడు మిరియాల చంద్రశేఖర్ మరియు రైతుల పాల్గొనడం జరిగింది.

# మిర్యాలగూడ అభివృద్ధి - మనందరి ఉమ్మడి లక్ష్యం

-గత పాలకులు వైఫల్యాలు దూర దిష్టి లేని నిర్ణయాల ఫలితమే ఈ ట్రాఫిక్ సమస్య

మిర్యాలగూడ//ప్రతినిధి//మే 6:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలో మనం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య ట్రాఫిక్. ఈ సమస్య ఈ రోజు పుట్టింది కాదు. గత పదేళ్ల కాలంలో జరిగిన పాలకుల వైఫల్యాలు, దూరదృష్టి లేని నిర్ణయాల ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న ఈ నరకం అని అన్నారు. గత తప్పిదాలు - నేటి ఇబ్బందులు గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే తీసుకున్న కొన్ని వివాదాస్పద నిర్ణయాలే నేడు మనకు శాపంగా మారాయి. కోదాడ--జడ్చర్ల జాతీయ రహదారిని పట్టణం బయట నుంచి కాకుండా, ఊరి మధ్యలో నుంచి తీసుకెళ్లడం ఎంతవరకు సమంజసం?. మున్సిపల్ అధికారులు, నాటి నాయకులు కమర్షియల్ కాంప్లెక్సులకు పార్కింగ్ స్థలం లేకుండా, కనీస నిబంధనలు పాటించకుండా అనుమతులు ఇచ్చారు. ఆ స్వార్థం నేడు సామాన్య ప్రజల ప్రాణాల మీదకు వస్తోంది. అప్పట్లో =ఒదీ అధికారులు రెండు స్పష్టమైన ప్రతిపాదనలు ఇచ్చారు. ఒకటి ఈదులగూడెం బయటి నుండి బైపాస్ ఏర్పాటు చేయడం, రెండోది శ్రీనివాస్ నగర్ మీదుగా ప్రత్యామ్నాయం చూపడం. కానీ ఆనాడు వాటిని బుట్టదాఖలు చేసి కేవలం తమ స్వలాభం కోసం పట్టణం మధ్యలోకి జాతీయ రహదారిని తీసుకొచ్చారు. మాజీ ఎమ్మెల్యే హయాంలోనే,సాగర్ రోడ్ పరిధిలోని ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించాలంటే విగ్రహాల తొలగింపు, డివైడర్ల పునర్నిర్మాణం తప్పనిసరని అధికారులు స్పష్టంగా నివేదికలు ఇచ్చారు. అప్పట్లోనే ఈ మార్పులు చేసి ఉంటే నేడు ప్రజలకు ఈ స్థాయి ఇబ్బందులు ఉండేవి కావు. పట్టణం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో,పాత పద్ధతులను పక్కన పెట్టి శాస్త్రీయంగా రోడ్ల అభివృద్ధి చేపట్టాల్సిన అవసరం ఉంది. రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అధికారులు సూచించిన మార్పులను అమలు చేయడం ఇప్పుడు అనివార్యంగా మారింది. నా లక్ష్యం శాశ్వత పరిష్కారం నేను మీ ప్రతినిధిగా చెబుతున్నాను. నాకు రాజకీయాల కంటే ప్రజల ప్రయోజనాలే ముఖ్యం.ఎవరో చేసిన తప్పులకు మీరు ఇబ్బంది పడుతుంటే చూస్తూ ఊరుకోలేను. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు వేయడం కాదు. ఆ రోడ్డు మీద ప్రయాణించే మనిషి క్షేమంగా తన ఇంటికి చేరుకోవడం." భవిష్యత్తు కార్యాచరణ పట్టణంపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గించడానికి అవసరమైతే కొత్త బైపాస్ నిర్మాణంపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాను. ట్రాఫిక్




రీ-డిజైన్ చేయిస్తాం. సిగ్నలింగ్ వ్యవస్థను, పార్కింగ్ సమస్యను శాశ్వతంగా చక్కదిద్దేందుకు చర్యలు తీసుకుంటాం. ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు ప్రజల సలహాలను, సూచనలను పరిగణనలోకి తీసుకుంటాను. రాజకీయ ఆరోపణలు చేయడం నా ఉద్దేశం కాదు. కానీ గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ జరగకూడదు. నాటి పాలకులు ప్రజల ఇబ్బందుల కంటే తమ ప్రయోజనాలే మిన్న అనుకున్నారు. కానీ నా లక్ష్యం ఒక్కటే మిర్యాలగూడ ప్రజల క్షేమం మీ అందరి సహకారంతో, రాజకీయాల కతీతంగా ఈ గందరగోళాన్ని చక్కదిద్ది, రాబోయే రోజుల్లో మిర్యాలగూడను ఒక ప్రణాళికాబద్ధమైన పట్టణంగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నాను అని అన్నారు.

# ఇద్దరి వ్యక్తి గత కక్షలతో ఊరిని బజారుకు ఈడుస్తున్నరు

-గ్రామా డ్రైనేజీపై గోడ నిర్మిస్తున్నరాంటూ అధికారులకు ఫిర్యాదు
-అక్కడ అసలు డ్రైనేజీ లేదు గ్రామస్తుల ఆవేదన
-ఈ వివాదం పై ఇద్దరికీ గ్రామా కార్యదర్శి నోటీసులు జారీ
-అందులో ఒకరు తీసుకోకుంటే గోడకు అంటించిన వైనం





మదుగులపల్లి/నల్గొండ/మే 6:(తెలంగాణ పత్రిక):-

ఇద్దరి వ్యక్తి గత కక్షలతో మధ్య గ్రామానికి ఎలాంటి ఉపయోగం లేకున్నా ప్రతి సారి గ్రామాన్ని రచ్చకెక్కిస్తు గ్రామం పరువు తీస్తున్నారంటూ గ్రామస్థులు ఆవేదన చెందుతున్న సంఘటన నల్గొండ జిల్లా, మాడ్గుపల్లి మండలము, పాములపహాడ్ గ్రామంలో చోటు చేసుకుంది. ఇదే విషయమై అసలు ఏమి జరుగుతుంది అని గ్రామస్థులను అడిగి తెలుసుకోగా, గ్రామంలో నిరుపేదలైన తీగల ప్రభాకర్‌కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా దానిని నిర్మించుకుంటున్నారు. ఈ క్రమంలో ఇంటి గోడను గ్రామం డ్రైనేజీపైనా నిర్మిస్తున్నారని అంబేద్కర్ అనే వ్యక్తి ఈ వివాదానికి తెరలేపాడని పలువురు తెలిపారు. గతంలో ఇక్కడ డ్రైనేజీ కాల్వ ఉండేదని దాని పైనే ఇల్లు నిర్మించుకుంటున్నారని, ప్రభాకర్ ఇందిరమ్మ బిల్లు నిలిపివేయాలని కోరుతూ ఎంపీడీవో, పంచాయతీ సెక్రటరికి రాతపూర్వకంగా అంబేద్కర్ పిర్యాదు చేయడం జరిగింది అన్నారు. ఇట్టి విషయమై అధికారులు విచారణ చేయమని గ్రామా కార్యదర్శికి నోటీసులు జారీ చేశారు అని తెలిపారు. అక్కడ అసలు గ్రామం డ్రైనేజీనే లేదు – గ్రామస్థుల ఆవేదన: వాళ్ళ బజారు అవతల బజారులో 40 ఏళ్ల క్రితం మంచి నీళ్లబావి ఉండేదని ఈ వాడకట్టువాళ్లంత ఆ బావి నుంచి నీళ్లు బొక్కెన తో చేదుకొని నీళ్లు తీసుకెళ్లే వారని, ఆ సమయంలో వృధాగా క్రింద పొయ్యిన నీరు పై బజారు నుండి వాళ్ళ సొంత ఇంటి స్థలం లోంచి క్రిందికి వెళ్ళేవి అన్నారు. కాని ఇప్పుడు ఆ బావి పూడిపోయి ఎవరికి ఉపయోగంలేకుండా పోయిందని తెలిపారు. అక్కడ డ్రైనేజీ సైతం లేదని తెలిపారు. ఆ కాలు వల్ల ఊరిలో ఎవరికి ఎలాంటి ఉపయోగం లేదని పేర్కొన్నారు. కాని ఇద్దరి వ్యక్తిగత కక్షలతో ఊరిని ప్రతి రోజు ఏదో విధంగా పత్రికల్లో, సోషల్ మీడియాలో వేయిస్తూ పరువు తీస్తున్నారని పేర్కొంటున్నారు. ఎక్కడ చూసిన, నలుగురు గుమిగూడిన పాముల పహాడ్ చర్చే వినిపి స్తుందని తెలిపారు. ఏదేమైన ఊరి విషయం బయటకు వెళ్లకుండా సమస్యను పరిష్కరించుకోవాలని గ్రామస్థులు పలువురు పేర్కొంటున్నారు. కార్యదర్శి ఇరువురికి నోటీసులు జారీ..ఒకరు నిరాకరణ: ఇల్లు బిల్లును ఆపుదల చేయాలని పిర్యాదు చేసిన అంబేద్కర్ కు, ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారుడు ప్రభాకర్ కు పంచాయతీ కార్యదర్శి మీ భూమికి సంబంధించి ధ్రువపత్రాలు అందజేయాలని ఇద్దరికీ నోటీసులు జారీ చేశారు. కాగా ప్రభాకర్ నోటిసులను తీసుకోగా, అంబేద్కర్ నోటీసులు తీసుకోవడానికి నిరాకరించాడు. ఈక్రమంలో చేసేదేమి లేక అంబేద్కర్ ఇంటి గోడకు నోటీసులు అంటించినట్లు తెలిపారు.

# భవన నిర్మాణం వెల్ఫేర్ పోర్టును కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి





కోటగిరి తెలంగాణ పత్రిక మే 6.

కోటగిరి మండల కేంద్రంలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల ఒకటో తేదీ నుంచి 10వ తేదీ వరకు భావన నిర్మాణ కార్మికుల సమావేశాలను నిర్వహిస్తూ వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు ప్రభుత్వం అందించే పథకాలను అవగాహన కల్పిస్తున్నామని ముఖ్య అతిధిగా హాజరైన దాకా సహాయ అధికారి నరేందర్ రాజు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు అధ్యక్షత వహించగా కార్మిక శాఖ సహాయ అధికారి నరేంద్ర రాజు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కార్మిక శాఖ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డులో సభ్యులుగా చేరుస్తూ వారికి అనేక ప్రభుత్వ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. కార్మికులు సహజ మరణం చెందిన కార్మిక కుటుంబానికి రెండు లక్షల ఆర్థిక సహాయం, యాక్సిడెంట్ ద్వారా మరణం పొందిన కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సహాయంతో పాటు భవన నిర్మాణ బోర్డులో సభ్యులుగా చేరిన పదవ తరగతి పాస్ అయిన వారికి నాక్, ఏటీసీ ద్వారా వృత్తిలో నైపుణ్యం కల్పిస్తూ వారికి విదేశాలకు ఉపాధి కోసం పంపిస్తూ కార్మిక శాఖ బాధ్యతగా లక్షల రూపాయల వేతనాల్ని ఇప్పించడం జరుగుతు ఉందన్నారు. భవన నిర్మాణ కార్మికుల కుటుంబ సభ్యులు కాన్పులకు 30 వేల రూపాయల ఆర్థిక సహాయం ఇవ్వడం జరుగుతుందని రెండు పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం ఇవ్వడం జరుగుతుందని, భవన నిర్మాణ కార్మికులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై .ఓమయ్య హాజరై కార్మికులు సభ్యత్వ నమోదులో ఎదుర్కొంటున్న సమస్యలు వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు రావలసిన లబ్ధిని పెంచాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు పి సుధాకర్, ఏవిఠల్ గౌడ్ ఏఐటీయూసీ మండల కార్యదర్శి నల్ల గంగాధర్ నాయకులు ప్రసాద్, నీలి శంకర్, వీరేశం,రాజు, చాకలి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో ఎత్తిపోతల పథకం కోసం పరిశీలన





-జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులుజాటోత్ హుస్సేన్ నాయక్ ఆధ్వర్యంలో

గూడూరు మండల ప్రతినిధి మే 06. (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల పరిధిలోని భీమునిపాదం చెరువు, చెందన్ చెరువు, గూడూరు పాకాల వాగు అదేవిధంగా గండి చెరువుల నుండి ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగునీరు అందించే అంశంపై, రైతులు తమ సమస్యలను సభ్యుల దృష్టికి తీసుకువచ్చి త్వరిత పరిష్కారం కోరారు. అందులో భాగంగా నేడు జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గూడూరు మండలంలోని గిరిజన రైతులకు సాగునీటి సౌకర్యం అత్యంత అవసరమని తెలిపారు. చెరువుల అభివృద్ధి అలాగే ఎత్తిపోతల పథకం అమలు ద్వారా వేల ఎకరాల భూమికి నీరు అందించి రైతుల ఆదాయాన్ని పెంచే అవకాశముందని పేర్కొన్నారు. అలాగే సంబంధిత అధికారులకు తక్షణమే చర్యలు చేపట్టి, ప్రాజెక్ట్‌పై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా అవసరమైన నిధులు మంజూరు చేసి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు ఆందోళన

-సిద్దిపేట - హనుమకొండ రహదారిపై బైఠాయించిన రైతులు
-గంటసేపు రాస్తారోకో చేసిన రైతులు

నంగునూరు, మే 6(తెలంగాణ పత్రిక);



ధాన్యం సేకరణలో జాప్యాన్ని నిరసిస్తూ సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని తిమ్మాయిపల్లికి చెందిన రైతులు సిద్ధిపేట హనుమకొండ రహదారిపై ముంద్రాయి వద్ద బుధవారం రాస్తారోకో చేశారు. సుమారు గంటసేపు సాగిన ఈ రాస్తారోకో వల్ల సిద్ధిపేట హనుమకొండ రహదారి స్తంభించి పోయింది. సిద్ధిపేట, హనుమకొండ వైపు వెళ్ళే వందలాది వాహనాలు నిలిచి పోయాయి. దీంతో ఈ రహదారిపై ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వెంటనే ధాన్యం సేకరణలో జాప్యం లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తాలు పేరుతో రైతులను వేధిస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించి 15 రోజులు గడిచినప్పటికీ ఇప్పటి వరకు రెండు లారీల ధాన్యాన్ని మాత్రమే వ్యవసాయ అధికారి ఎంపిక చేసి ధాన్యం తూకం వేశారని చెప్పారు. ఈ ధాన్యాన్ని బియ్యం పంపగా తాలు పేరుతో గత మూడు రోజుల నుంచి ధాన్యం దిగుమతి చేసుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. దీనికి తోడు మూడు రోజులుగా ధాన్యం కొనుగోలు నిలిపి వేశారని విమర్శించారు. వ్యవసాయ అధికారులు ధాన్యాన్ని బి గ్రేడ్ కింద ఎంపిక చేసినప్పటికీ మిల్లర్లు ఇబ్బందులకు చేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి రైతులు చాలా అవస్థలు పడుతున్నామని తెలిపారు. రైతుల రాస్తారోకో విషయం తెలిసిన రాజగోపాలపేట ఎస్సై వివేక్ ఆధ్వర్యంలోని పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకొని రైతులకు నచ్చజెప్పారు. సంబంధిత అధికారులతో మాట్లాడించి రైతులతో ఆందోళన విరమింప చేశారు.

# గ్రామంలో ప్లాస్టిక్ సేకరణకు నూతన విధానంపై జిల్లా కలెక్టర్ ప్రశంసలు



కామారెడ్డి, మే 06, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణలో భాగంగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాన్ని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ప్రశంసించారు. బుధవారం తాడ్వాయి మండలం ఏండ్రియల్ గ్రామం లో పర్యటించారు. కిలో ప్లాస్టిక్ సేకరించి అందజేసిన వారికి టిఫిన్ బాక్స్‌లను బహుమతిగా అందించే విధానం ప్రజల్లో మంచి స్పందన తెచ్చిపెడుతోందని తెలిపారు. ఈ పద్ధతి ద్వారా గ్రామ ప్రజలు పెద్దఎత్తున ప్లాస్టిక్ సేకరణలో పాల్గొంటుండటం అభినందనీయమని పేర్కొన్నారు.ప్లాస్టిక్ భూమిలో కలిసిపోకుండా, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా గ్రామ స్థాయిలో తీసుకుంటున్న చర్యలపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్‌తో పాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులను అభినందించారు. అన్ని గ్రామాల్లో ఇదే తరహా వినూత్న కార్యక్రమాలు చేపట్టి ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే వేసవి దృష్ట్యా అన్ని గ్రామాల్లో చలివేంద్రాల ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డి.ఎల్.పి.ఓ., ఎంపీడీవో, ఎమ్మార్వో, హౌసింగ్ డిఈ, ఎంఈఓ, వ్యవసాయ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

-మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ

పాపన్నపేట, ప్రతినిధి మే06: (తెలంగాణ పత్రిక)



శ్రీరాముడు అంటే పైసలు రాలుతాయా అంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల్ని బీజేపీ పార్టీ పూర్తి గా ఖండిస్తుందని బీజేపీ కిసాన్ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో కేసీఆర్ ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో హిందూ గాళ్ళు,బొందు గాళ్ళు అని మాట్లాడితే ప్రస్తుతం ఆయన ఫామ్ హౌస్ కె పరిమితం అయ్యాడని ఆరోపించారు. ప్రస్తుతం మంత్రిగా ఉన్న కొండా సురేఖ హిందువులపై చేసిన వ్యాఖ్యల పట్ల ఆయన తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. వెంటనే ఆమెను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేసారు.

## నూతన వస్త్రాలు అందజేసిన మాజీ జడ్పిటిసి తిరుమల గౌడ్



కామారెడ్డి, మే 06, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రం లోని ఇందిరమ్మ లబ్ధిదారులు పెద్దిరెడ్డి నాగమణి భాస్కర్ రెడ్డి లకు బుధవారం మాజీ జడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్ నూతన వస్త్రాలను అందజేశారు. ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులతో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంలో కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆశ పోయిన శ్రీనివాసు, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అనంతరెడ్డి, పట్టణ కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు, నాయకులు సిద్ధారెడ్డి, నర్సారెడ్డి, కొండ ఆంజనేయులు, షమ్మీ, అబ్రబోయిన రాజేందర్, కొండా రాములు, అబ్రబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## గాలివాన బీభత్సం.. తడిసిన ధాన్యం

-నేలకు ఒరిగిన వరి పంట
-రాలి పడ్డ మామిడికాయలు

నంగునూరు, మే 6(తెలంగాణ పత్రిక):



సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. అకాల వర్షానికి కోనుగోలు కేంద్రాల్లో నిల్వ చేసిన ధాన్యం తడిసి పోయింది. ఆరబెట్టిన ధాన్యం తడవడంతో రైతులు అవేదన చెందుతున్నారు. కోతకు వచ్చిన వరి పంట నేలకు ఒరిగింది. గాలి దుమారంతో వాన కురవడంతో మామిడికాయలు నేల రాలాయి. గాలికి చెట్లు విరిగాయి. కూరగాయల పంటలకు నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు. రెవిన్యూ, వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ గురువారం క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి పంట నష్టం అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామని చెప్పారు.

## పెళ్లికి వెళ్తున్న కారు ప్రమాదానికి గురై భార్యాభర్తల గాయాలు



కామారెడ్డి , మే 06,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కాసేపట్లో కొడుకు పెళ్లి ఇంటినుంచి బందువులంతా బయలుదేరుతున్నారు. పెళ్లికి సమయం కావస్తుండటంతో ఓ కారులో పెళ్లికొడుకు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బయలుదేరారు. 10 నిమిషాల్లో ఫంక్షన్ హాలుకు చేరుకునేలోగా వేగంగా వెళ్తున్న కారు కల్వర్టును ఢీకొని 8 మందికి గాయాలయ్యాయి. ఈ ఘటన కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామ శివారులో బుధవారం చోటుచేసుకుంది. రాజంపేట మండలం ఆర్గొండ గ్రామానికి చెందిన చిదుర సిద్దిరాములు కొడుకు చిదుర భరత్ వివాహం కామారెడ్డి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో జరగనుంది. ఈ క్రమంలో పెళ్లికొడుకు తల్లిదండ్రులు, అతని సోదరి, ముగ్గురు చిన్నారులు కలిసి 8 మందితో కారులో ఫంక్షన్ హాలుకు బయలుదేరారు. కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామ శివారులోని పెట్రోల్ బంక్ దాటిన తర్వాత వీరి కారు రోడ్డు పక్కన ఉన్న కల్వర్టును బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జుకాగా అందులో ఉన్న 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి వెంటనే క్షతగాత్రులను అంబులెన్సో ఆస్పత్రికి తరలించారు. పెళ్లికొడుకు తల్లీదండ్రులు వినోద, సిద్ధిరాములుకు తీవ్ర గాయాలు అయ్యాయి. మేనత్త పరిస్థితి విషమంగా ఉంది. మరికొంతమంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన కల్వర్టు పక్కనే ట్రాన్స్ఫార్మర్ కూడా ఉంది. కల్వర్టును కాకుండా ట్రాన్స్ఫార్మర్ను ఢీకొని ఉంటే పెను ప్రమాదం సంభవించేదని స్థానికులు తెలిపారు.

## పెరిగే ధరలకు హద్దు లేదు ఏలే పాలకులకు సిగ్గు లేదు

-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు



రాజేంద్రనగర్ ప్రతినిధి మే 06 తెలంగాణ పత్రిక.

పెరిగే ధరలకు హద్దే లేదు ఏలే పాలకులకు సిగ్గులేదు ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పర్వతాలు అన్నారు. సిపిఐ శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో నర్రగిరి అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలను కార్యకర్తలు నిర్దేశించి మాట్లాడారు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ దోపిడి వర్గాలకు కొమ్ముకాస్తూ సామాన్య ప్రజలను గాలికి వదిలేసిందని దాని ఫలితంగానే వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు ప్రజలు తిరుగుబాటు వైపు రాకుండా మతాన్ని కులాన్ని జైశ్రీరామ్ నినాదాలతో పక్కదారి పట్టించే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని ఆయన విమర్శించారు కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు చాలా హామీలు ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఆయన మండిపడ్డారు అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ పైన చేస్తున్న యుద్ధం వల్ల పెట్రోల్ డీజిల్ వంటగ్యాస ధరలు పెరుగుతున్నాయని దీనిని దీనిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి మండల కార్యదర్శి నర్రగిరి నాయకులు గిలకరాజు శ్రీను అనిత తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-పండగలా ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమాలు.

-ముఖ్య అతిథిగా హాజరైన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడతల ప్రణవ్..



వీణవంక ప్రతినిధి,మే 6( తెలంగాణ పత్రిక).

ప్రతి వ్యక్తి జీవితంలో సొంతింటి కల అనేది ఒక జీవిత కల అని,పదేళ్ల నిరీక్షణకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేసి ఇళ్ళు కట్టుకోవాలనుకునే పేదవాడి సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందనీ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడతల ప్రణవ్ అన్నారు.బుధవారం నాడు ఆయన వీణవంక మండల కేంద్రంలోని రామకృష్ణపూర్,నర్సింగపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇంటి నూతన గృహ ప్రవేశ మహోత్సవ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారులు నియోజకవర్గ ఇంచార్జికి ఘన స్వాగతం పలికారు.ఎన్నికల్లో మాట ఇవ్వడమే కాకుండా ఇచ్చిన మాట ప్రకారం మాకు ఇల్లు మంజూరు చేసి మాకు ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ ప్రభుత్వం,ఇంచార్జి ప్రణవ్ బాబు కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఇప్పుడు ఇచ్చిన మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లతో పాటు నెలాఖరుకు మరికొన్ని ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని ప్రణవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బీడీ టేకేదార్ల చర్చలు సఫలం వెయ్యి బీడీ లకు,6,రూ,లు పెరిగి  కమిషన్

-బహుజన బీడీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిద్ధ రాములు

కామారెడ్డి , మే 06,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ టేకేదార్లకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కరి వెయ్యి బీడీ లకు కమిషన్ రెటు బీడీ యాజమాన్యం పెంచావల్సి ఉంటుంది, పాత ఒప్పందం తేదీ-30-3-2026 నాటికి ముగిసింది, తేదీ-1-4-2026 నుండి నూతన కమిషన్ రెటు ఒప్పందం బీడీ యాజమాన్యం చేసుకోవాల్సి ఉంటుంది, మన తెలంగాణ బహుళ జన బీడీ టేకేదార్ యూనియన్ బిఎల్ టీయూ మార్చి 13,న బీడీ యాజమాన్యం కు డిమాండ్ నోటీసు ఇవ్వడం జరిగింది, ఇతర బీడీ టేకేదార్ యూనియన్ కూడా డిమాండ్ నోటీసు ఇచ్చినారు, దినికి స్పందించిన బీడీ యాజమాన్యం సంఘం, ఈ రోజు కామారెడ్డి జిల్లా కేంద్రం లో ,కామారెడ్డి బైపాస్ రోడ్డు లో ఉన్న, పరినిత హోటల్ లో మద్యాహ్నం 2,గంటల కు చర్చలు ప్రారంభం అయ్యాయి, ఈ చర్చలకు తెలంగాణ బీడీ యాజమాన్యం సంఘం రాష్ట్ర అధ్యక్షులు, శ్రీ, హితేంద్ర ఉపాద్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీ, దర్మేంద్ర గాంధీ, దేశాయి బీడీ కంపెనీ నుండి, రాస్మికాంత్, (టిన్నుబాయి)టెలిపోన్ బీడీ కంపెనీ నుండి, రామన్ బాయి, చారు బాయి బీడీ కంపెనీ నుండి, ప్రభాకర్, శివాజీ బీడీ కంపెనీ నుండి,కల్పెష్ పటేల్, తదితరులు పాల్గొన్నారు, ఈ చర్చలలో బీడీ టేకేదార్లు యూనియన్ నుండి, బిఎల్ టీయూ బీడీ టేకేదార్ యూనియన్ నుండి, బిఎల్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యస్, సిద్దిరాములు, రాష్ట్ర అధ్యక్షులు, యం, సుదర్శన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తిరుపతి గౌడ్,కుచని శేఖర్, యస్, రాంచేంద్రం,రాజు, ఎమ్మెస్బీడీ టేకేదార్ యూనియన్ నుండి,కలాల్ శ్రీ ను,బీడీ టేకేదార్ యూనియన్, నుండి, యం, నర్సిములు, వేముల లక్ష్మన్,,బీడీ టేకేదార్ యూనియన్, నుండి వనమల కృష్ణ,,బీడీ టేకేదార్ యూనియన్ నుండి, మల్లేల్,ఇతర బీడీ టేకేదార్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు, వెయ్యి బీడీ కు 6,రూ,లు కమిషన్ రెటు పెంపుదలకు ఒప్పందం కుదిరింది,మొత్తం వెయ్యి బీడీ కు 28-60,పైెలు,తేదీ-4-4-2026,నుండి పెరిగి న కమిషన్ రెటు ఇవ్వడానికి బీడీ యాజమాన్యం ఒప్పుకున్నారు,

## పంటను పూర్తిగా కొనుగోలు చేస్తాం

-జిల్లా కలెక్టర్ కె హైమవతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 06 (తెలంగాణ పత్రిక):





రైతులు పండించిన పంటను పూర్తిగా కొనుగోలు చేస్తామని, అన్ని వరి ధాన్య సెంటర్ లలో కొనుగోలు వేగవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సెంటర్ అధికారులను ఆదేశించారు. బుదవారం చేర్యాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ, చేర్యాల మండలం వేచరేణి, కొమురవెల్లి మండల కేంద్రంలోని వరి ధాన్య కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనికి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ లో మక్కలు, వరి ఒకే సారి మార్కెట్ వస్తుందని చేర్యాల చుట్టుపక్కల నుండి కాకుండా జనగాం జిల్లా బచ్చన్నపేట, నర్మేట మండలాల నుండి మక్కలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ- చేర్యాల వస్తుందని అందుకే కొనుగోలులో ఇబ్బందులు తలెత్తుతున్నాయని 3 రోజుల్లో అన్ని ఇబ్బందులు తొలగిపోతాయని అప్పటి వరకూ రైతులు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. వరి మీకు దగ్గరలోని గ్రామాల సెంటర్ లో అమ్ముకోవాలని సూచించారు. సెంటర్లో గన్నీలు, హమాలీ, కంతాల, లారీల కొరత లేకుండా కొనుగోలు సజావుగా జరపాలని ఏ ఏం సి ఛైర్మన్ మరియు సిబ్బందిని ఆదేశించారు. వేచరేణి గ్రామంలో ఎక్కువ మొత్తంలో ధాన్యం ఉందని లారీల కొరత ఉందని రైతులు తెలపగా లారీలలో కాకుండా అందుబాటులో ఉన్న ట్రాక్టర్, ఇతర వాహనాలలో నింపి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సెంటర్ సిబ్బందిని ఆదేశించారు. గతంలో ట్రాక్టర్ లలో ధాన్యం తరలించిన డబ్బులు రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేయగా డిఏం సివిల్ సప్లై ఫోన్ లో మాట్లాడి ఎందుకు రాలేదని ఆరా తీసి తప్పకుండా డబ్బులు వచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తేమ శాతం వచ్చి తాలు తిస్తేనే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని, సెంటర్ లో అన్ని సౌకర్యాలు ఉండాలని పాడి క్లీనర్, కంతాల రిపేర్లు చేయించుకోవాలని సెంటర్ సిబ్బందిని ఆదేశించారు. రైతులు పండించిన పంటను పూర్తిగా కొనుగోలు చేస్తామని, కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం పని చేస్తుందని తెలిపారు.

## ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూముల్లో మాకు హక్కులున్నాయి

-ఎయిర్పోర్ట్ కాలనీలోని ప్రభుత్వ భూమిలో ఏళ్ల తరబడి వ్యవసాయం చేసుకున్నాం.

-శంషాబాద్ వాస్తవ్యులు పెద్దగండు సుమన్

రాజేంద్రనగర్ ప్రతినిధి మే 06, తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ ఎయిర్పోర్ట్ కాలనీ లో గల 626/2 9.05 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో బావులు తీసి 30 సంవత్సరాల కాలం పాటు వ్యవసాయం చేసుకున్నామని 1983లో వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం మరలా రైతుల కోసం ఇచ్చిన భూములను తీసుకుందని దీనికి ప్రతిఫలంగా మరల భూమి ఇస్తామని చెప్పిందని శంషాబాద్ ప్రాంతానికి చెందిన పెద్దగండు సుమన్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలోని ఏర్పాటు కాలనీలో గల 6 26 / 2 సర్వే నెంబర్ లో 9.5 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది ఇటీవల కొందరు ప్రైవేటు వ్యక్తులు ఈ భూమి మాది అంటూ మాకు హక్కులు ఉన్నాయని గత కొన్ని నెలలుగా భూమిని చదును చేస్తూ వెంచర్లు చేసే క్రమంలో స్థానికుల ఫిర్యాదుల మేరకు ఆ భూమిపై అధికారులు దృష్టి సారించి అధికారులు మీడియా సమావేశంలో ఇది ఫారెస్ట్ స్థలం అని పంచవటి పార్కు కొన్ని ఎకరాలు పోగా మిగిలినది 9.5 ఎకరాల్లో మూగజీవాల పశువుల కోసం వదిలి వేయడం జరిగిందని ఫారెస్ట్ అధికారులు తెలిపిన విషయం విధితమే. ఇవేమీ పట్టించుకోకుండా ప్రైవేట్ వ్యక్తులు భూమిని చదును చేస్తుండడంతో స్థానికులు వివిధ పార్టీల నాయకులు దీనిపై అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఇటీవల చదును చేస్తున్న ప్రాంతాన్ని, ఫ్రీ కాస్టీ వేసిన పరిస్థితులను చూసి హైడ్రా రంగంలోకి దిగి రెవిన్యూ పోలీస్ బందోబస్తు మధ్య 9. 5 ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకొని హైడ్రాధికారులు బోర్డు సైతం ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఈ భూమి విలువ 90 కోట్ల పై మాటే, అయితే ఇట్టి భూమి మాకు ప్రభుత్వం 40 ఏళ్ల క్రితం వ్యవసాయానికి ఇచ్చిందని, ఈ భూమిపై మాకు సర్వహక్కులు ఉన్నాయని శంషాబాద్ ప్రాంతానికి చెందిన పెద్ద గండు సుమన్ తెలిపారు. 1983లో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తర్వాత మాకు భూములు లేక వ్యవసాయం చేయలేక చిన్న చిన్న పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించు కుంటున్నామని మాకు ఆధారమైన వ్యవసాయ భూమిని ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకోవడంతో మేము ఉపాధి కోల్పోయి చెట్టుకు ఒకరు పుట్టుకొకరుపోయారని చిన్న చిన్న పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుం టున్నామని, 30 ఏళ్లుగా ఆ భూమి కోసం అధికారుల చుట్టూ కోర్టుల చుట్టూ తిరుగుతున్నామని, ఇటీవల ఆ భూమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం చాలా సంతోషం కానీ మాకు వ్యవసాయానికి ఇచ్చిన భూములను స్వాధీనం చేసుకున్న ప్రభుత్వం అప్పట్లో ప్రత్యామ్నాయం ఏదైనా ఇస్తామని చెప్పడం జరిగిందని, ఇప్పుడు ఏర్పాటు కాలనీలో స్వాధీనం చేసుకున్న భూమి మాకు కేటాయించాలని దీనిమీద ఎన్నో కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని అధికారులు మా పరిస్థితులను మా వేదనను గుర్తించి మాకు స్వాధీనం చేసుకున్న భూమిని కేటాయించాలని కోరుతున్నామని సుమన్ తెలిపారు.

## అత్యాషాకు వెళ్ళి ఆర్థికంగా నష్టపోవద్దు సైబర్ నేరాల నివారణలో అవగాహనే ముఖ్యం

-పాపన్న పేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్

మే 06, తెలంగాణ పత్రిక.




అత్యషకు వెళ్ళి ఆర్థికంగా నష్ట పోవద్దని సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని రైతులు, ప్రజలు అప్రమత్తం గా ఉండాలని పాపన్న పేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పాపన్న పేట సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా, మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రైతులు, ప్రజలకు సైబర్ నేరాలు, దుష్ప్రభావాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక యుగంలో సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతు న్నాయని తెలిపారు. ముఖ్యంగా డిజిటల్ లావాదేవీల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, ఈ-మెయిల్స్, లింక్‌లను నమ్మవద్దని, వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ వంటి గోప్యమైన వివరాలను ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు. అరుగాలం కష్టించి పండించిన ధాన్యం విక్రయించిన డబ్బులు రైతుల ఖాతాల లో ప్రభుత్వం వేయడంతో సైబర్ నేరగాళ్ళు లేని పోనీ లింకులు పంపుతూ, వ్యక్తిగత సమాచారం రాబట్టెందుకు కుతంత్రాలు పన్నుతారని జాగ్రతగా ఉండాలని సూచించారు . రైతులు తెలిసి తెలియక సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడి డబ్బులు పొడగొట్టు కుంటున్నారని. ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు.నకిలీ అకౌంట్ల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమం లో రైతులు, వివిధగ్రామాల ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోటగిరి మండల టాపర్ అభిలాష్ కు సైకిల్ అందజేత





-కోనేరు శశాంక్.

కోటగిరి తెలంగాణ పత్రిక మే 6.

కోటగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన ఎడ్డెడి అబిలాష్ ప్రభుత్వ పాఠశాల మండల టాపరుగా ర్యాంక్ సాధించటంతో విద్యార్థికి కోనేరు చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఎన్నారై కోనేరు శశాంక్ చేతుల మీదుగా సైకిల్ ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టపడి ర్యాంక్ సంపాదించే ప్రతి విద్యార్థికి మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి తగిన సహాయం అందిస్తామన్నారు.ప్రభుత్వ పాఠశాలలో పదవ. వతరగతి చదువుతున్న ప్రతి విద్యార్థుల కు పరీక్ష ఫీజులు చెల్లించడం జరిగిందన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో ఇంటి నుంచి వెళ్లి చదువును అభ్యసించే ప్రతి విద్యార్థిని విద్యార్థులకు మండల స్థాయిలో ర్యాంక్ సాధించిన వారికి సైకిల్ అందజేయ డం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి 508 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాల మండల టాపర్గా నిలిచిన అభిలాష్ కు సైకిల్ అందజేయడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థి తల్లిదండ్రులకు శాలువాతో సత్కరించారు. కష్టపడి చదివే పిల్లలకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎప్పటికీ ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల భాజపా అధ్యక్షులు వేముల నవీన్, ఆలపాటి హరికృష్ణ, ప్రకాష్ పటేల్, పబ్బ శేఖర్,శ్రీనివాస్ మామిడి సాయిలు తదితరులు పాలుగోన్నారు.

# వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలి





-ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్

గంగారం మండల ప్రతినిది మే 06. (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా,వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని, ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ గంగారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. గంగారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఇన్ పేషెంట్, ఔట్ పేషంట్, మందుల స్టాక్, సిబ్బంది హాజరు,రిజిస్టర్లను పరిసరాలను పరిశీలించి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడి, అందిస్తున్న వైద్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వేసవికాలం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్, వారిగా వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, వేసవి తీవ్రత లో తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు తెలియపరచాలని, ఓ ఆర్ ఎస్, మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరం ఉన్నచోట మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, జిల్లాలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించి, మాత, శిశు మరణాలను తగ్గించాలన్నారు, లింగ నిర్ధారణ పరీక్షలపై ప్రత్యేక నిఘ పెట్టి గమనిస్తూ ఉండాలని, హిట్ వే ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి అవసరమైతే తప్ప బయటికి వెళ్లకుండా చూడాలని, షెడ్యూలు ప్రకారం వైద్య సేవలను కొనసాగించాలని అన్నారు. కలెక్టర్ వెంట డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డీఎస్ఓ రమేష్, డీఎం సివిల్ సప్లై నరసింహా రావు, తహసిల్దార్లు, బాలకిషన్, రాజేశ్వరరావు, ఎంపీడీవో వైష్ణవి, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# వస్త్ర పరిశ్రమలకు కోటి చీరల ప్రభుత్వ ఆర్డర్

-ప్రభుత్వ ఆర్డర్ ను గడువులోగా పూర్తి చేయాలి

-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

-హాజరైన హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 06, తెలంగాణ పత్రిక

రాష్ట్రంలోని ఏడు జిల్లాల వస్త్ర పరిశ్రమలకు ప్రజా ప్రభుత్వం కోటి ఇందిరా మహిళా శక్తి నూతన చీరల ఆర్డర్ ను అందజేసిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెల్లడించారు. గత ఏడాది 6 కోట్ల 85 లక్షల చీరలు ఆర్డర్ ప్రజా ప్రభుత్వం అందజేసిందని, ఈ ఏడాది రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 130 మ్యాక్స్ సంఘాలతో పాటు కరీంనగర్ జిల్లా గర్షకుర్తి, జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాల, జనగాం, యాదాద్రి జిల్లాలకు కలిపి మొత్తం 7 కోట్ల మీటర్ల ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ ఇచ్చిందని, వీటిలో 95 లక్షల చీరలు (6.3 మీటర్ల పొడవు), 5 లక్షల చీరలు (9 మీటర్ల పొడవు) ఉన్నవి ఆర్డర్ ఇచ్చారని అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని ఏడు జిల్లాల వస్త్ర పరిశ్రమకు ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో మొత్తం కోటి చీరల ఆర్డర్ ను అందజేసే కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా.. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన రంగుల చీరలను ఆవిష్కరించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. కోటి మంది మహిళలకు కోటి చీరలు ఇవ్వాలనేది ప్రజా ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే వస్త్ర పరిశ్రమ సంక్షేమం .. ఆర్థిక వృద్ధికి ఈ ఆర్డర్లు ఎంతో మేలు చేస్తాయని వెల్లడించారు. గత ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ పూర్తి చేసిన వస్త్ర పరిశ్రమ బాధ్యులను అభినందించారు.సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో వస్త్ర పరిశ్రమ అభివృద్ధి బాటలో ముందుకు వెళుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 60 లక్షల చీరలు, పట్టణ ప్రాంతాల్లో 35 లక్షల చీరలు, గోచి చీరలు 5 లక్షలు మొత్తం కోటి చీరలు ఆర్డర్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిందని వెల్లడించారు. ఇప్పటికే బకాయి ఉన్న దాదాపు రూపాయలు 352 కోట్లు విడుదల చేశారని తెలిపారు. ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ పరిశ్రమను ముందుకు తీసుకెళ్లాలా ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నారని స్పష్టం చేశారు. వస్త్ర పరిశ్రమ కు ఉపయోగపడేలా వేములవాడలో రూ. 50 కోట్లతో సీఎం రేవంత్ రెడ్డి యారన్ బ్యాంక్ ఏర్పాటు చేశారని, 90 శాతం క్రెడిట్ పై యార్న్ ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వస్త్ర పరిశ్రమను అభివృద్ధిలోకి తీసుకురావాలని అన్ని కార్యక్రమాలను చేపడుతు న్నదని, పరిశ్రమలోని బాధ్యులందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వం వస్త్ర పరిశ్రమ వెంట ఉందని, అభివృద్ధికి మద్దతుగా నిలుస్తుందని తెలిపారు.ఆర్టీసీ సమ్మెను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం కార్మిక సంఘాలతో చర్చించి వారి సమస్యకు పరిష్కారం చూపిందని గుర్తు చేశారు. దీంతో ఆర్టీసీలోని దాదాపు 40 వేల మంది కార్మికులకు మేలు చేకూరుతుందని వివరిం చారు. ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల, రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటుందని, ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వమని పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులు, బకాయిలు చెల్లించేందుకు పక్కా కార్యాచరణతో ముందుకెళ్తుందని వెల్లడించారు.నేతన్నకు భద్రత కింద రూ. 5 లక్షల బీమా ప్రజా ప్రభుత్వం చెల్లిస్తుందని అలాగే చేనేత కార్మికులకు రూపాయల లక్షలు రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు 25 హెచ్ పీ ల వరకు విస్తరణ, కేటగిరీ మార్పు, ఇతర సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రుల ఆదేశాల మేరకు ఎన్పీడీసీఎల్ సీఎండి వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో పరిష్కరిస్తు న్నామని తెలిపారు.వస్త్ర పరిశ్రమకు ప్రజా ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, ఉపాధికి భరోసా కల్పిస్తుందని స్పష్టం చేశారు.అనంతరం హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్ మాట్లాడుతూ..వస్త్ర పరిశ్రమలో తయారైన ఇందిరా మహిళాశక్తి చీరలు నాణ్యతతో ఉన్నాయని రానున్న ప్రభుత్వ ఆర్డర్లో కూడా నిబంధనల ప్రకారం నాణ్యతతో తయారు చేయాలని సూచించారు. చీరల నాణ్యతపై ఎలాంటి ఫిర్యాదులు



రాలేదని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వ లక్ష్యం వస్త్ర పరిశ్రమకు ఉపాధి కల్పించడం అలాగే మార్పు తీసుకురావడం ప్రధాన ఉద్దేశం అని స్పష్టం చేశారు. సిరిసిల్ల అలాగే ఇతర ప్రాంతాల వస్త్ర పరిశ్రమ బాధ్యులు సొంతంగానే చీరలు ఇతర వస్త్రాలు నేస్తూ ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధిస్తున్నారని తెలిపారు. మిగతా యజమానులు ఆసాములు వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఆర్థికంగా సాయన్న సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.వస్త్ర పరిశ్రమ స్వయం సమృద్ధి సాధించాలని మార్కెట్తో అనుసంధానమై ఉండాలని ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళా శక్తి చీరలను ప్రజా ప్రభుత్వం అందజేసిందని, దీంతో పరిశ్రమకు 6 నుంచి 7 నెలల పాటు ఉపాధి అవకాశం ఉంటుందని వెల్లడించారు. వస్త్ర పరిశ్రమ యజమానులు ఆసాములు కేవలం ప్రభుత్వ ఆర్డర్లపైనే ఆధారపడకుండా యారన్ బ్యాంక్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు మార్కెట్లో వస్తున్న మార్పులను గమనిస్తూ ముందుకు సాగాలని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. స్థానిక వస్త్ర పరిశ్రమలో తయారైన ఇందిరా మహిళా శక్తి చీరలు పండుగలు, ఇతర కార్యక్రమాల్లో మహిళలు ధరించడం ఎంతో ఆనందంగా ఉందని గుర్తు చేశారు. మహిళల ఆత్మగౌరవానికి ప్రత్యేకంగా చీరలు నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్మికుల శ్రమ, పనితనానికి ఈ చీరలు గుర్తుగా ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూప, రాములు నాయక్, చేనేత జౌళి శాఖ జేడీ వెంకటేశ్వర రావు, ఏడీ సంతోష్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన వస్త్ర పరిశ్రమ యజమానులు, ఆసాములు తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం దరఖాస్తుల స్వీకరణ

గూడూరు మండల ప్రతినిధి మే 06. (తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా, జిల్లాలోని ఐదు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నందు, 11వ తరగతి కేవలం ఇంగ్లీష్ మీడియం ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు, ప్రాంతీయ సమన్వయకర్త రత్నకుమారి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల6వ తేదీ నుండి 15 తేదీ వరకు మహబూబాబాద్ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నోడల్ కేంద్రమైనటువంటి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ సిరోలు నందు గాని లేదా సమీపంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నందు దరఖాస్తుల కొరకు సంప్రదించగలరన్నారు. వీాజ, Bi.PC & CEC గ్రూపుల కొరకు సీరోలు, కురవి, గూడూరు బయ్యారం, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నందు సంప్రదించగలరు. అదేవిధంగా M.PC, Bi.PC, CEC అలాగే HEC, Geography గ్రూపుల కొరకు కొత్తగూడ స్కూల్ నందు సంప్రదించాలని తెలిపారు. గమనిక విద్యార్థుల మార్కులు ప్రతిభా ఆధారంగా సీబీఎస్ ఈ నందు చదివిన, పదవ తరగతి విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. తర్వాత స్టేట్ బోర్డులో చదివిన పదవ తరగతి విద్యార్థులకు అవకాశం ఇవ్వబడును. ఈ విషయం గమనించగలరని అన్నారు. కావున విద్యార్థిని విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని, ప్రాంతీయ సమన్వయకర్త రత్నకుమారి తెలిపారు.

# దుర్గమ్మను దర్శించుకున్న సీతా దయాకర్ రెడ్డి

పాపన్నపేట, ప్రతినిధి మే 06:(తెలంగాణ పత్రిక)



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాతను బాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ చైర్మన్ కొత్తపేట సీతా దయాకర్ రెడ్డి దర్శించుకున్నారు. వారు బుధవారం ఉదయం ఏడుపాయలకు చేరుకోగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు మన దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు అర్చలు నిర్వహించారు. వీరికి ఆలయ సిబ్బంది ప్రతాప్ రెడ్డి శాలువతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఆమె వెంట బోర్డు సభ్యులు వందన గౌడ్, చందన, పచస్ కుమార్, బండి అపర్ణ, ప్రేమ్ లత, అగర్వాల్, మరియు దేవస్థాన సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఫారెస్ట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ విఫలంతో ఆత్మహత్య చేసుకున్న అనూష

-ప్రేమ చెదిరింది - గుండె పగిలింది - తనువు చాలించింది

-కుటుంబమంతా విషాదంలో మునిగింది


గూడూరు మండల ప్రతినిధి మే 06. (తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలోని పాల్య తండలో, పాల్య అనూష (19) నర్సింగ్ ట్రైనింగ్ చేస్తున్న సమయం లో, అదే ఆసుపత్రిలో పనిచేస్తున్న భూక్య గణేష్తో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. వివాహం విషయమై మాట్లాడినప్పుడు గణేష్ అధిక కట్నం కోరుతూ, ఇవ్వకపోతే పెళ్లి చేసుకోనని, దుర్భాషలాడగా, ఈ ఘటన తో మనస్తాపానికి గురైన అనూష. తేదీ మే నెల మంగళవారం రోజున రాత్రి తన ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు భూక్య గణేష్పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నట్లు గూడూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గుడిపుడి నవీన్ రావు

మరిపెడ,మే 6



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం స్టేజి తండ గ్రామ పంచాయతీ సర్పంచ్ జాటోత్ అమ్మి భీమానాయక్ కుమార్తె వివాహ రిసెప్షన్ కుడియా తండాలో బుధవారం జరిగింది.ఈ వేడుకకు మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుగులోత్ లాల్ సింగ్,గంధసిరి కృష్ణ,మాసబత్తిని సతీష్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల ఆందోళన పునఃప్రారంభం



మందమర్రి,మే 06 ( తెలంగాణ పత్రిక).

మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న సింగరేణి ఎస్‌డపిసి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు.ఫిబ్రవరి నెలలో టెండర్ గడువు ముగిసినప్పటికీ ఇప్పటివరకు కొత్త టెండర్ పిలవకపోవడంతో మూడు నెలలుగా213 మంది గార్డులకు డ్యూటీలు లేక వేతనాలు అందక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారు.కొత్త టెండర్ పిలిచి తిరిగి విధులు కల్పించాలని గార్డులు డిమాండ్ చేస్తూ గతంలో ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ హామీ ఇవ్వడంతో,అలాగే నియోజకవర్గ ఎమ్మెల్యే,కార్మిక శాఖ మంత్రిపై నమ్మకంతో కార్మికులు తమ పోరాటాన్ని తాత్కాలికంగా వాయిదా వేశారు. అయితే 15రోజులు గడిచినప్పటికీ ఎలాంటి పురోగతి లేకపోవడంతో గార్డుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం (సిఐటియు)ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో గార్డులు తిరిగి పోరాటానికి సిద్ధమవ్వాలని నిర్ణయించారు.అధికారుల హామీలు అమలు కాకపోవడంతో అవి “నీటి మూటలుగా మారాయని వారు విమర్శించారు.ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ఈసారి ఆందోళనలో పాల్గొనాలని నిర్ణయించుకోవడం విశేషం.సమస్య పరిష్కారం కాకపోతే రాబోయే రోజుల్లో జరిగే పోరాటాలకు సింగరేణి అధికారులు,స్థానిక ఎమ్మెల్యే బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు--ప్రభుత్వ వివక్షపై పోరుకు సిద్ధం కావాలి

-టీడబ్ల్యూజేఎఫ్,జీహెచ్‌జే సొసైటీ పిలుపు



హైదరాబాద్,మే 6(తెలంగాణ పత్రిక )

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ (జీహెచ్‌జేహెచ్ఎస్), తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ...ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇటీవల సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్టు సొసైటీల సమావేశానికి తమ సొసైటీని ఆహ్వానించకపోవడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఉద్దేశపూర్వకంగానే కేవలం నాలుగు సొసైటీలను మాత్రమే సమావేశానికి పిలిచి,తమ సొసైటీని పక్కన పెట్టారని ఆరోపించారు.దీనివెనుక కొందరి కుట్ర ఉందని పేర్కొన్నారు.2008లో ఏర్పడిన తమ సొసైటీలో ప్రస్తుతం 1350మంది జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని,గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమని అన్నారు. జర్నలిస్టుల పట్ల వివక్ష చూపడం తగదని స్పష్టం చేశారు. సచివాలయంలో జరిగిన సమావేశ ఫలితాలను గమనిస్తున్నామని,అక్కడ తీసుకునే నిర్ణయాల ఆధారంగా తమ భవిష్యత్ కార్యాచరణను నిర్ణయిస్తామని తెలిపారు.తాము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని,అయితే కొందరు జర్నలిస్టు నాయకులు తప్పుడు సమాచారం ఇచ్చి తమ సొసైటీని దూరం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇదే విధంగా వివక్ష,నిర్లక్ష్య వైఖరిని కొనసాగిస్తే సొసైటీ సభ్యులంతా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.జర్నలిస్టుల సంక్షేమంలో పక్షపాత ధోరణి సరైంది కాదని,తమ హక్కుల కోసం ఎలాంటి పోరాటానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు.

## బెల్లంపల్లిలో గ్రంథాలయానికి కాంపిటేటివ్ పుస్తకాల పంపిణీ



బెల్లంపల్లి,మే 6

బెల్లంపల్లి పట్టణంలోని కాళోజీశాఖ గ్రంథాలయంలో బుధవారం కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించిన పుస్తకాల పంపిణీ జరిగింది.ఇటీవల ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధిపరచాలనే ఉద్దేశంతోఈపుస్తకాలను అందించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ స్వయంగా పుస్తకాలను అందజేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన సూచించారు. గ్రంథాలయ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు మరింత ఉపయోగపడతాయని స్థానికులు తెలిపారు.

## చల్లూరు లో కుంభమేళను తలపించిన గ్రామ దేవతల ప్రతిష్టాపన ఉత్సవాలు





-వాడవాడనా పండుగ వాతావరణం లో గ్రామస్తులు...

వీణవంక ప్రతినిధి, మే 6 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం చల్లూరు గ్రామంలో గ్రామ దేవతలైన భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలు గత నాలుగు రోజుల నుండి వైభవంగా సాగగా, బుధవారం గ్రామ దేవతల ప్రతిష్టాపన ఉత్సవాలు గ్రామస్తుల, బంధువుల రద్దీతో కుంభమేళను తలపించింది. ప్రతిష్టాపన ఉత్సవాలను వేద బ్రాహ్మణులు వేదమంత్రోత్సవాల నడుమ, గ్రామ గోత్రనామాలతో భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి దేవతల సంకల్ప సిద్దితో వేద బ్రాహ్మణులు వైభవంగా ప్రతిష్టాపన చేశారు. చల్లూరు గ్రామానికి నలువైపులా ప్రతిష్టాపన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవతల ఉత్సవాలకు ఆడబిడ్డల రాకతో గ్రామం కలకలలాడింది.
ఆడబిడ్డలు భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతల ప్రతిష్టాపన ఉత్సవాలలో రాగి బిందెలతో నీటిని తీసుకువచ్చి, గ్రామదేవతలకు అభిషేకం చేశారు. చల్లూరు గ్రామంలో గ్రామస్తుల బంధువులు రాకతో వాడవాడనా పండుగగా వాతావరణం నెలకొంది. ప్రతిష్టాపన ఉత్సవాలలో వేద బ్రాహ్మణులు మాట్లాడుతూ.. చల్లూరు గ్రామంలో భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలు ఆధ్యాత్మికంగా గత నాలుగు రోజులుగా గ్రామస్తులు సహకారంతో నిత్య పూజలు అభిషేకాలు చేస్తూ, జపహోమాలు నిర్వహిస్తూ, గణపతి, భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి విగ్రహాలకు వేదమంత్రాలు ఉచ్చరణతో, గ్రామ గోత్రనామాలతో, కోటి దేవతల అనుగ్రహ సిద్ధితో, అష్టదిక్పాలకుల దద్దరిల్లేలా యంత్ర, మంత్ర, ప్రతిష్టాపన చేసి, గ్రామ దేవతలైన భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి లను ప్రతిష్టాపన ఎంతో వైభవంగా చేయడం జరిగిందన్నారు. గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో, పాడిపంటలతో, ధనధాన్యాలతో గ్రామ దేవతల ఆశీర్వాదంతో గ్రామస్తులు సకల భోగాలతో వర్ధిల్లాలని వేద బ్రాహ్మణులు గ్రామ ప్రజలకు ఆశీర్వచనాలు అందజేశారు.ఈ ఉత్సవాలలో గ్రామ సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, ఉత్సవ కమిటీ చైర్మన్ వాల బాలకిషన్ రావు, పెద్ది మల్లారెడ్డి, జక్కు నారాయణ, తాండ్ర శంకర్, ఎలుకపెల్లి లక్ష్మణ్ గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళపై దాడి ఇద్దరు నిందితులు అరెస్ట్ రిమాండ్





భిక్కనూరు మే 06 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మద్యం మత్తులో ఇంటిపైకి వెళ్లి దాడికి పాల్పడటమే కాకుండా, అడ్డువచ్చిన మహిళను గాయపరిచిన ఇద్దరు నిందితులను భిక్కనూరు పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. భిక్కనూరు ఎస్సై డి.ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం,ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం ఇలా ఉంది. ఘటన నేపథ్యం మండలంలోని మోటాట్ పల్లి గ్రామానికి చెందిన గడ్డమిడి స్వామి అనే వ్యక్తి కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.గత నెల 29వ తేదీ (ఏప్రిల్ 29) రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో,అదే గ్రామానికి చెందిన గడ్డమిడి అంజనేయులు మరియు గడ్డమీది రంజిత్ కుమార్ మద్యం సేవించి స్వామి ఇంటికి అక్రమంగా చొరబడ్డారు.అక్కడ స్వామితో పాటు అతని తండ్రి అంజయ్యను అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి దిగారు. ఈ క్రమంలో గొడవను ఆపడానికి వచ్చిన లావణ్య అనే మహిళను నిందితులు తీవ్రంగా తోసివేశారు.అంతటితో ఆగకుండా రంజిత్, అంజనేయులు కలిసి ఆమెపై బండరాయితో దాడి చేయగా, ఆమె కుడి చేతికి తీవ్ర గాయమైంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఏప్రిల్ 30న భిక్కనూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కేసును దర్యాప్తు చేసిన పోలీసులు, బాధితురాలి గాయాల తీవ్రతను పరిగణనలోకి తీసుకుని బుధవారం (మే 06) మోటాట్ పల్లి గ్రామంలో నిందితులు గడ్డమిడి అంజనేయులు (తండ్రి: బిక్షపతి),గడ్డమీది రంజిత్ కుమార్ (తండ్రి: నారాయణ)లను అదుపులోకి తీసుకున్నారు. వారిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ప్రస్తుతం ఈ కేసుపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు.

## రైతులు సేంద్రియ ఎరువులు వాడి నేలతల్లి ఆరోగ్యం కాపాడాలి

-డీన్ డా.హేమంత కుమార్
-ఆయిల్ పామ్ తోటలు రైతులకు లాభదాయకం
ఎఎమ్సి చైర్పర్సన్ బి.నీరజాదేవి



ఖమ్మం,మే 6(తెలంగాణ పత్రిక )

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట అసో సియేట్ డీన్ డా.జె.హేమంత కుమార్,డా.ఎ.శ్రీజన్ కల్లూరు మండలంలోని కొర్లగూడెం గ్రామంలో “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు” కార్యక్రమాన్ని 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కల్లూరు ఎఎమ్సి చైర్పర్సన్ శ్రీమతి బి.నీరజాదేవి మాట్లాడుతూ. రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయం, సిఫారసు చేసిన మేరకు ఎరువుల యాజమాన్యం, పంట మార్పిడి,సాగునీటి ఆదా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రైతులను కోరారు.రైతులు పంట మార్పిడి పాటించాలని వరి పంట యొక్క విస్తీర్ణాన్ని తగ్గించాలని ఆయిల్ పామ్ పంట సాగును పెంచాల్సిన అవసరం చాలా ఉందని కోరారు.ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.జై హేమంత్ కుమార్ మాట్లాడుతూ...రైతు సోదరులు ఈ ఆరు ముఖ్య అంశాలపై దృష్టి సారించి, రాబోయే వానాకాల పంట సాగుకు సమాయత్తం కావాలని సూచించారు.అలాగే వివిధ పంటల్లో చీడపీడల యాజమాన్యం గురించి రైతులకు వివరిస్తూ తగు సూచనలు అందించారు.డా.ఎ.శ్రీజన్ సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించుటంతో పాటు మార్కెట్లో గిరాకీ ఉన్న వరిరకాలతో పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎమ్.రూప, కొర్లగూడెం సర్పంచ్ ఎమ్.నాగజ్యోతి,వ్యవసాయ విస్తరణాధికారి కె. వేంకట రమణ,డిసిసి బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ వి. ప్రవీన్ కుమార్,తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ బి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్,డీజిల్,పెట్రోల్ ధరలను తగ్గించాలని సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా



మందమర్రి,మే 6

కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ పెరిగిన గ్యాస్,డీజిల్,పెట్రోల్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా మండల, పట్టణ స్థాయిలో ఈ ఆందోళనలు చేపట్టాలని రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బుధవారం పట్టణంలోని కోల్ బెల్ట్ రహదారి అంబేద్కర్ విగ్రహం సెంటర్ వద్ద ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,జిల్లా కార్యవర్గ సభ్యులు భీమనాథుని సుదర్శన్,లు మాట్లాడుతూ...రాష్ట్రంలో గ్యాస్,డీజిల్, పెట్రోల్ ధరలు అధికంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.పంట కోతల సమయంలో డీజిల్ కొరత కారణంగా రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.కొరత లేదని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, భూమిపై పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని విమర్శించారు. ఇటీవల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు భారీగా పెరిగి రూ.3100కు చేరుకున్నాయని,అలాగే డీజిల్, పెట్రోల్ ధరలు లీటరుకు పెరగడం,గృహ అవసరాల గ్యాస్ సిలిండర్‌పై మరింత ధర పెంపు ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు.ఈ ధరల పెరుగుదల వల్ల మధ్యతరగతి,పేద ప్రజలపై భారం పడటంతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ, ప్రజాసంఘాల నాయకులు బండారి రాజేశం,రాళ్లపల్లి వీరయ్య, ఎండి రసూలు,నరేష్,మహిళా సంఘం నాయకురాలు బియ్యాల పద్మతో పాటు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143